తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
26 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 106
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
26 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 106
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





## త్వరలో మరో 35 వేల
# పోస్టులు భర్తీ చేస్తాం...

ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం

- స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు
- నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం
- గంజాయికి బానిసలుగా..పెడ్లర్స్‌గా మారుతున్న యువత
- ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి
- బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్,
నాణ్యతలేని విద్యను బోధించే ఇంజనీరింగ్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడంలో వెనకాడబోమని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇంజనీరింగ్ పట్టభద్రులకు సబ్జక్టుపై కనీస పరిజ్ఞానం -మిగతా 2 లో



## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

- లేకుంటే పార్లమెంట్ వేదికగా యుద్ధం తప్పదు
- లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ

జమ్మూ,
ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం నాడిక్కడ పార్టీ అభ్యర్థుల తరఫున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక -మిగతా 2 లో



## ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సీఎం

- సర్పంచ్‌లకు న్యాయం చేస్తామని..అన్యాయం
- మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శలు

హైదరాబాద్,
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఒక్క మాటా నిలబెట్టుకోలేదని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. ఆయన టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు సర్పంచ్‌లకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు సిఎం అయ్యాక వారికి అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచులు, గ్రామ పంచాయతీలను కేసీఆర్ ప్రభుత్వం విస్మరిస్తుందని రేవంత్ రెడ్డీ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు మాట్లాడారని, -మిగతా 2 లో

## హైడ్రాకు మరింత బలగం

- 169మందిని కేటయిస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్, చెరువులు, నాలాల పరిరక్షణెళి ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు సిబ్బందిని కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 169 మందిని హైడ్రా కోసం కేటాయించింది. ఇందులో సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులు కూడా ఉన్నారు. హైడ్రా బుల్డోజర్లు -మిగతా 2 లో

## చిట్టి నాయుడు ఉంటేనే
# కేసీఆర్ విలువ తెలుస్తుంది





- చేసింది చెప్పుకోక పోవడం వల్లనే ఓడిపోయాం
- మళ్లీ రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమే..
- స్టేషన్ ఘనపూర్‌లో ఉప ఎన్నిక రావడం ఖాయం
- హైడ్రా పేరుతో హైడ్రామాలు ఆడుతున్నారు
- వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్,
ఓటమి కూడా మనకు మంచిదే.. గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది.. చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది... ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణభవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం -మిగతా 2 లో



## లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టండి

- వరదనీరు నిలువకుండా చర్యలు తీసుకోండి
- వర్షాలపై అధికారులను అప్రమత్తం చేసిన కమిషనర్

హైదరాబాద్,
వర్షాలతో లోతట్టు ప్రాంతాల్లో వరద నిలువకుండా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్లు, -మిగతా 2 లో

## పాలమూరు ప్రాజెక్టులన్నీ
# పూర్తి చేస్తాం



- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి
- ఉదండాపూర్ రిజర్వాయర్ పరిశీలన
- 12 లక్షల ఎకరాలకు సాగునీరందిస్తాం

మహబూబ్‌నగర్
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అన్ని ప్రాజెక్టుల పనులను త్వరగా పూర్తి చేయాలన్నదే తమ లక్ష్యమని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆర్థిక, నీటిపారుదల శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల -మిగతా 2 లో



## ఢిల్లీ సీఎం అతిశీకి జడ్ కేటగిరి భద్రత

### కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు నిర్ణయం

న్యూఢిల్లీ,
ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీకి ఢిల్లీ పోలీసులు జెడ్ కేటగిరీ భద్రత కల్పించారు. ఆమె కాన్వాయ్‌లో పైలట్‌తో సహా పోలీసు సిబ్బందితో భద్రత కల్పించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రోటోకాల్ ప్రకారం.. కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం

(మొదటి తరువాయి)

కూడా లేకుండా పట్టా పుచ్చుకుని వస్తున్నారని అన్నారు. ఇలాంటి వారికి ఉద్యోగాలు దొరకడం లేదని అన్నారు. స్కిల్స్ లేకుండా వస్తున్న విద్యార్థుల కారణంగా వారు ఎక్కడా రాణించలేక పోతున్నారని అన్నారు. అందుకే యువతకు స్కిల్స్ నేర్పే క్రమంలో స్కిల్ వర్సిటీని ప్రారంభించామని అన్నారు. దీనికి మహింద్రా కంపెనీ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా అధినేతగా ఉంటారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నదే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ ప్రారంభించి ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. విద్యా బుద్దులు నేర్చొని ఉపాధి అవకాశాలతో పేరు తీసుకురావాల్సిన యువత పక్కదారి పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, ఇతర డ్రగ్స్ మత్తులో ఊగుతోందని ఆందోళన చెందారు. డ్రగ్స్ కల్చర్ చాలా ప్రమాదకరంగా మారుతోందన్నారు రేవంత్. ముఖ్యంగా బీటెక్ విద్యార్థులు ఈ డ్రగ్స్ బారిన ఎక్కువ పడుతున్నారని ఇది మరింత ఆందోళనకరమన్నారు. వారు డ్రగ్స్ వాడటమే కాకుండా పెడ్లర్స్‌లా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని పోలీసులు ఎప్పటికప్పుడు పట్టుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం చేస్తున్నారని అన్నారు. లా ఇంజినీరింగ్ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడటానికి కాలేజీలు కూడా ఓ కారణమని ఆరోపించారు. విద్యాబోధన సరిగా లేకపోవడం, కాలేజీలో పట్టించుకునే వాళ్లు లేకపోవడంతో ఇలాంటి పరిస్థితి వస్తోందని అన్నారు. అందుకే కచ్చితంగా వీటిపై దృష్టి పెట్టాలని కాలేజీలకు సూచించారు. విద్యాబోధనపై దృష్టి పెట్టకుంటే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. అవసరమైతే కాలేజీ గుర్తింపు కూడా



రద్దు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రభుత్వం తరపున యువతకు ఎన్ని విధాలుగా సాయం చేయాలో అన్ని విధాలుగా సాయం చేస్తున్నామని వాటిని అందిపుచ్చుకొని ఎదగాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తూనే ప్రైవేటు పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు కల్పించే ఏర్పాట్లు కూడా చేస్తున్నామని తెలిపారు. ఎలాంటి కోర్సులు చదవాలి ఏ విభాగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయాలో కూడా పరిశ్రమలతో చర్చిస్తున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ పక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్‌ట్యాంక్‌లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను సీఎం, మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని సీఎం అన్నారు.

## చిట్టినాయుడు ఉంటేనే..
# కేసీఆర్ విలువ తెలుస్తుంది

(మొదటి తరువాయి)

జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారని అన్నారు. అసలు ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని… ఈ విషయాన్ని ఆయన దోస్తులే తనకు చెప్పారన్నారు. లంకెబిందెలు ఉంటాయనుకున్నా అని అన్నాడని… లంకెబిందెల కోసం దొంగలు కదా వెతికేది అని కామెంట్స్ చేశారు. కొంతమంది పార్టీ నుంచి పోతే పోనివ్వాలని.. కుండ పగిలినా సరే కుక్క బుద్ది తెలుస్తుందన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టీని వదిలి వెళ్లారన్నారు. మన వాళ్ల ఇళ్ల చుట్టు తిరిగి సిగ్గు లేకుండా కండువాలు కప్పి చేర్చుకున్నది ముఖ్యమంత్రి కాదా. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడుతున్నాడు. ఇజ్జత్, మానం ఉన్నోడు అట్ల మాట్లాడుతాడా? గాంధీ మా ఎమ్మెల్యే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరు? మీ ముఖ్యమంత్రి కాదా? స్టేషన్ ఘన్‌పూర్‌లో బరాబర్ ఉపఎన్నిక వస్తది. తప్పకుండా మనమే గెలుస్తాం. చిట్టి నాయుడు, వాళ్ల అన్నదమ్ములు రాష్టాన్ని దోచుకుంటున్నారు. నీ బావమరది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చావ్? ‘ అని ప్రశ్నించారు. 9 నెలలుగా రేవంత్ రెడ్డికి రక్షణకవచంలాగా బీజేపీ ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే గుజరాత్ మోడల్ బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. హైడ్రా అనే హైడ్రామా వరంగల్‌లో కూడా మొదలైతది అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో విచక్షణారహితంగా నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్న వైనంపై కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైడ్రా కూల్చి వేతలతో ప్రభుత్వం అనాగరిక చర్యలకు పాల్పడుతున్నదని మండిపడ్డారు. చిన్న పిల్లలు పుస్తకాలు తీసుకుంటాం అంటే కూడా సమయం ఇవ్వకుండా అధికారులు మెడలు పట్టి బైటికి నెట్టేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. చిన్న పిల్లల కళ్లముందే వాళ్ల తల్లిదండ్రులు పెట్రోల్ పోసుకుంటే.. వేదశ్రీ అనే చిన్న పాప ఆ బాధను చెప్తుంటే మనసున్న ప్రతి ఒక్కరిని ఆ సంఘటన కలిచివేసిందన్నారు. కస్తూరిబాయి అనే మహిళ చెప్పుల దుకాణాన్ని బుల్డోజర్‌తో తీసి పారవేయటం అనేది మానవత్వం ఉన్న సర్కారు చేయాల్సిన పనేనా? అని ప్రశ్నించారు. సామాన్లు తీసుకుంటా అంటే కనీసం గర్భిణిలకు కూడా సమయం ఇవ్వారా? ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒక్కటే అడుగుతున్న. ఈ ప్రభుత్వా నికి కనీసం మానవత్వం లేదా? అని సూటిగా నిలదీశారు.

# పాలమూరు ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

(మొదటి తరువాయి)

నియోజకవర్గంలోని ఉదండాపూర్ రిజర్వాయర్‌ను పరిశీలించారు. రూ.12 కోట్లా 97 లక్షలతో నిర్మించనున్న 4.2 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ఆర్ అండ్ ఆర్‌కు రూ.45 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్లతో పాటు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాలమూరు-రంగారెడ్డిపై రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేదని చెప్పారు. నీటి వాటానూ సాధించలేక పోయారని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి పూర్తయితే 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించొచ్చని, ఇదే చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేస్తామని చెప్పారు. ఉదండాపూర్‌తో పాటు ఇతర రిజర్వాయర్లలో ముంపునకు గురైన వారికి



న్యాయపరంగా పునరావాసం అందిస్తామని, వీటన్నిటిపై సమీక్షించేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన చేపట్టినట్టు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ.. గతంలో ఆర్ అండ్ ఆర్‌లో భూ సేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.మూడు కోట్లా 74 లక్షలు, ఆర్‌అండ్ఆర్‌కు సంబంధించి రూ.2.6 కోట్లు, ఉదండాపూర్‌లోని నిర్మాణాలకు సంబంధించి రూ.13 కోట్లు పెండింగ్ నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు. అవార్డులకు సంబంధించి అదనంగా బడ్జెట్‌ను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే జె.అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ.. ఉదండాపూర్, కరివేన రిజర్వాయర్లు పూర్తయితే కరివేన ద్వారా 2.5 లక్షల ఎకరాలకు, ఉదండాపూర్ ద్వారా 9 లక్షల ఎకరాలకు సాగునీరు అందించొచ్చని అన్నారు. త్వరగా ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కృషి చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, రాష్ట్ర ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజినీర్-ఇన్-చీఫ్ అనిల్ కుమార్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, శ్రీహరి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ జానకి, ఎస్ఈ శ్రీనివాసరావు, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎస్.మోహన్ రావు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాల్సిందే

(మొదటి తరువాయి)

రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ది పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బిజెపి ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మీ హక్కు.. మీ భవిష్యతు..అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు.

## హైడ్రాకు మరింత బలగం

(మొదటి తరువాయి)

మూసీ వైపు దూసుకెళ్లనున్నాయి. ఈ వారాంతంలో మూసీ ఆక్రమణల కూల్చివేతలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. శని, ఆదివారాల్లో భారీగా మూసీ ఆక్రమణలను కూల్చివేయనున్నట్టు తెలుస్తోంది. ఆ రెండు రోజుల్లో కూల్చివేత లు పూర్తి చేసేలా హైడ్రా టార్గెట్ నిర్దేశిరచుకుంది. డే అండ్ నైట్ కూల్చివేతలు చేసేలా హైడ్రాకు అదనంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. కాగా మూసీ నివాసితుల కోసం ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించింది. బుధవారం మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో మూసీ నివాసితుల ప్రాంతాలకు కలెక్టర్లు వెళ్లనున్నారు. మూసీ ఆక్రమణల వివరాల సేకరణను రెవెన్యూ, హైడ్రా అధికారులు ప్రారంభించారు.

## ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సీఎం

(మొదటి తరువాయి)

బిల్లులు రాక 60 మంది సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకున్నారని అప్పుడు రేవంత్ అన్నారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రేవంత్ అనాడు మాట్లాడిన ఒక్క మాట కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయనని పలకరించిన నాథుడే లేదని వాపోయారు. అడ్డదారులు తొక్కి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దసరాలోపు పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలని ఈటల డిమాండ్ చేశారు. లేకుంటే మిమ్మల్ని ఎక్కడికి అక్కడ అడ్డుకునేందుకు సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. సర్పంచ్‌ల ఆందోళనకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, సర్పంచ్ ల పదవి కాలం పూర్తయ్యి ఏడు నెలలు దాటినా ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. పాలక మండలి లేక గ్రామాల్లో చెత్త పేరుకుపోతోందని, రేవంత్ గ్రామాలను వల్లకాడుగా మార్చారని ఆరోపించారు. వెంటనే రిజర్వేషన్లు ప్రకటించి సర్పంచ్ ఎన్నికలు జరపాలని కోరారు.

## లోతట్టు ప్రాంతాలపై దృష్టి పెట్టండి

(మొదటి తరువాయి)

వివిధ విభాగాల హెచ్‌వోడీలతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాల సమయంలో నీరు నిలిచే చోట శాశ్వత పరిష్కారం చూపాలని, ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక అందజేయాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్ కమర్షియల్‌గా ఉండి, రెసిడెన్షియల్ ట్యాక్స్ చెల్లిస్తున్న యజమానులకు నోటీసులు జారీచేసి ట్యాక్స్ రివిజన్ చేపట్టాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారికి పెద్ద మొత్తంలో జరిమానాలు విధించాలని ఆదేశించారు. మరో సమీక్షలో నగరంలో కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. వైద్యారోగ్యశాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని..యాంటీ లార్వల్, ఫాగింగ్ విస్తృతం చేయాలని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో కమిషనర్ ఆమ్రపాలి ఎల్బీనగర్ జోన్‌లోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. శానిటేషన్ నిర్వహణ, రోడ్లపై పాట్‌హోల్స్ తదితర వాటిని పరిశీలించారు. సరూర్‌నగర్ నుంచి ఎల్బీనగర్, నాగోల్ రోడ్ మీదుగా ఉప్పల్ భగాయత్, ఉప్పల్ స్టేడియం రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటించి రోడ్డు మరమ్మతులు, శానిటేషన్‌పై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

## ఢిల్లీ సీఎం అతిశీకి జడ్ కేటగిరి భద్రత

(మొదటి తరువాయి)

సెక్యూరిటీ వర్తిస్తుంది. దీంతో ఆతిశీకి రక్షణగా దిల్లీ పోలీసులు 22 మందిని షిఫ్టుల వారీగా మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో పీఎస్‌వోలు, ఎస్కార్ట్స్, సాయుధ గార్డులు ఉంటారు. అయితే, ఎప్పటికప్పుడు ముప్పును అంచనా వేసి కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు ఆమె భద్రతను సమీక్షించే అవకాశం ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలావుంటే దిల్లీలో అసంఘటిత రంగంలోని కార్మికుల కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి కొత్త రేట్లు అమలులోకి వస్తాయని సీఎం ఆతిశీ వెల్లడించారు. తాజా నిర్ణయంతో నైపుణ్యం లేని కార్మికులకు కనీస వేతనం రూ.18,066, మధ్యస్తంగా నైపుణ్యం కలిగిన వారికి రూ.19,929, నైపుణ్యం కలిగినవారికి రూ.21,917కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సామాన్య ప్రజలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించేందుకు అవసరమైన ప్రతి చర్యనూ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం

-గాలికి వదిలివేసిన సంక్షేమ రంగం

-మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన దీక్షను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ దండలు వేసి ప్రారంభించారు.అనంతరం డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన విద్యారంగం మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని గొప్ప ఉపన్యాసాలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర ఉన్న విద్యాశాఖ నే సరైన మార్గం లో నడవకుంటే మిగతా శాఖల పని ఏవిధంగా వుంటుందని అన్నారు.మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేయకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ఏవిధంగా ముందు పోతాయని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని దామరచర్ల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు ప్రహరి గోడ కళాశాల భవనాలు పూర్తి చేయాలి దామరచర్ల మండల గిరిజన బాలుర గురుకుల పాఠశాల భవనాన్ని త్వరగా పూర్తి చేయాలని కోరారు.వేములపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల హాస్టల్ లో మాడుగుల పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులను తిసుకోచ్చి ఈ విద్యార్థులను ఆదర్శ కళాశాల విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్వయంగా విద్యార్థినీ లు ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పోయిన సమ?స్య పరిష్కారం కాదా అని ప్రశ్నించారు.భవిష్యత్లో ఎస్ఎఫ్ఐ బలమైన ఉద్యమాలు చేయాలని అన్నారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బకాయిలో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్ షిప్ తక్షణమే రిలీజ్ చేయాలి రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి అని అన్నారు. 3వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు 950రూపాయాలు8వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు 1050రూపాయాలు ఇంటర్ డిగ్రీ పిజి కళాశాల విద్యార్థులకు 1500రూపాయాలతో మూడు పూటలా భోజనం ఏవిధంగా సాధ్యం అవుతుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే గురుకుల పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడంలేదని అసంతృప్తి వ్యక్తం చేయడం ఇందుకు నిదర్శనం తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థులు అర్థాకలితో అలమటించకుండా వుండాలన్నా పేద విద్యార్థుల చదువులు ముందు కు పోవాలంటే వేంటనే మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలి అని అన్నారు.రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుస్తున్న , ఎస్సీ, ఎస్టి, బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాలల విద్యార్థులకు సుమారు 12వేల కోట్ల రూపాయలు అద్దె చేల్లిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగంపైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సాధించాలని నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేలూ కోల్పోందుకు సెప్టెంబర్ 27న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ ముందు జరిగే విద్యార్థి మహాగర్జనకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యార్థులతో చెలగాటం ఆడితే ఈ ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్టలి కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు మూడావత్ జగన్ కుర్ర సైదా నాయక్ , పట్టణ కార్యదర్శి న్యూమన్ ,ప్రసన్న, దామరచర్ల, వేములపల్లి మండల కార్యదర్శులు వీరన్న నాయక్,పుట్టసంపత్ నవదీప్,శ్రికాంత్,దత్తు, పాల్గొన్నారు.

## ఏఐఎఫ్ డివై రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయండి

-ఏఐఎఫ్ డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట :**

ఈనెల 28 న వరంగల్ లో జరుగుతున్న ఏఐఎఫ్ డివై రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏ ఐఎఫ్ డి వై , (అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమైక్య)రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద రవి అన్నారు.బుధవారం వర్ధన్నపేట సెంటర్లో లో రాష్ట్రస్థాయి సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని సభ్యులతో కలిసి మంద రవి ఆవిష్కరించారు.అనంతరం మంద రవి మాట్లాడుతూ.. వరంగల్లో రాష్ట్రస్థాయి సమావేశం దేశంలో రాష్ట్రంలో పాలకవర్గాల అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపైన భవిష్యత్తు కార్యచరణ రూపొందించడానికి ఈ సమావేశం జరుగుతున్నదని యువజన ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి సమావేశం ప్రాధాన్యత ఇస్తుందని, ఈ సమావేశానికి రాష్ట్రంలోని అనేక జిల్లాల నుండి యువతీ,యువకులు హాజరవుతున్న సందర్భంగా యువత,ప్రజలు, ప్రజాతంత్ర వాదులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోతు అరుణ్ నాయక్, కనకం సంధ్య, గూడ సురేష్, కుమారస్వామి, రామ్ చందర్, బుచ్చయ్య,వెంకన్న, రవీందర్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల నూతన ఎంఈఓ గా కాలేరు యాదగిరి నియామకం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :**

కేసముద్రం మండల నూతన విద్యాశాఖ అధికారిగా పెనుగొండ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న కాలేరు యాదగిరి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన మండల విద్యాశాఖాధికారి కి అధికారులు స్వాగతం తెలిపి,సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాశాఖాధికారి కొత్త జగన్మోహన్ రెడ్డి,కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు,మండల విద్యా వనరుల కేంద్రం ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ షేక్ ఖాదర్,డెటా ఎంట్రీ ఆపరేటర్ వెన్ను బిక్షపతి, సిఆర్పిలు మహమ్మద్ సుల్తానా,నేరెళ్ల పద్మ,ఐ.ఇ.ఆర్.పి. ఉపేందర్,మెసెంజర్ బానోత్ బిక్షపతి,కేసముద్రం స్టేషన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ దేవ్ సింగ్, ఉపాధ్యాయులు వేలంగిని మేరీ, ప్రణీత,అనిత,దామెల్ల విజయ్ చందర్, జావెదుల్లా బేగ్,కె. భాస్కర్, ప్రమోద్,ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎం.భీముడు,గుడిబోయిన గోపీక్రిష్ణ, వోమ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## “ఆటో డ్రైవర్ కు రావలసిన వేతనం ఇప్పించిన రవీసింగ్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**

మేడ్చల్ మండల్ దేవర యంజల్ లోనీ “టాటా ఏసీ” ఓనర్ లక్ష్మణ్ దగ్గర డ్రైవర్ గా సతీష్ గత కొన్ని సంవత్సరాలుగా పని చెస్తున్నాడు.టాటా ఏసీ ఓనర్ లక్ష్మణ్ కావాలని ఏదో రకంగా కారణం లేకుండా డ్రైవర్ సతీష్ ని విధులనుండి తొలగించి ఇవ్వాల్సిన వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి డ్రైవర్ ని ఏదోరకంగా ఇబ్బంది పెడుతూ తిప్పుతూ చాలాసార్లు రిటర్న్ పంపించాడ.అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని రవిసింగ్ ఆఫీస్ వద్దకు వెళ్లి డ్రైవర్ తనకు జరిగిన అన్యాయాన్ని వివరించి చెప్పాడు న్యాయం జరిగేలా చూడాలని కోరాడు.వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన టాటా ఏసీ ఓనర్ లక్ష్మణ్, దగ్గరికి వెళ్లి డ్రైవర్ కు రావలసిన వేతనం గురించి మాట్లాడి, డ్రైవర్ కి రావలసిన గత సంవత్సరం నాలుగు నెలల వేతనం 1,40,000 వేల/-రూపాయలు చెక్కును డ్రైవర్ సతీష్ కి ఇప్పించాడు.డ్రైవర్ సతీష్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల పుట్టల గడ్డలో దారుణం... కేసు ఛేదించిన పోలీసులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**



దామరచర్ల మండలం పుట్టలగండి తండా వద్ద ఈ నెల 14న వెలుగులోకి వచ్చిన యువతి మౌనిక అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. మౌనికను హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ హత్య కేసులో ప్రియుడు రూపావత్ నాగు, అతని బావ రమావత్ క్రాంతి, తల్లి రూపావత్ బుజ్జిలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల విచారణలో తెలిసిందేమిటంటే, మౌనిక, నాగు ఇద్దరూ ప్రేమలో ఉన్నారు. పెళ్లి గురించి మాట్లాడినప్పుడు నాగు తిరస్కరించడం ప్రారంభించాడు. మౌనికను వదిలించుకోవాలని నిర్ణయించి, హత్యకు పథకం రచించాడు. తన బావ క్రాంతి, తల్లి బుజ్జి సహాయంతో మౌనికను పుట్టలగండి తండా వద్ద ఉన్న నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. నిర్మానుష్య ప్రదేశంలో, నాగు మరియు క్రాంతి కలిసి మౌనికపై అత్యాచారం చేశారు. అత్యాచారం జరుగుతున్న సమయంలో బుజ్జి కాపలా వహించింది. దాని తర్వాత, మౌనికను తన చున్నీతో మెడకు బిగించి చంపేశారు. ఆత్మహత్య చేసుకున్నట్టు సీన్ క్రియేట్ చేశారు.డీఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ, కేసు విచారణను పూర్తి చేసి నిందితులను కోర్టుకు హాజరుపర్చినట్లు తెలిపారు.

## విద్యార్థుల కోసం తల్లిదండ్రుల చేయూత

-విద్యాభివృద్ధికి ఆటో డ్రైవర్ల సహకారం



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు వారి తల్లిదండ్రులైన ఆటో డ్రైవర్లు చేయూతను అందించారు. విద్యార్థులకు మౌళిక సదుపాయాలు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతుండడంతో తల్లిదండ్రులు చొరవ చూపారు. ఈ మేరకు మోడల్ స్కూల్లో బాత్ రూంలను మరమ్మతులు చేయించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులైన ఆటో డ్రైవర్లు రూ.5వేలను బుధవారం ప్రిన్సిపాల్ నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాలు కల్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావడం, అందులోనూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారు ఉండడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆటోడ్రైవర్లు మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలో ప్రిన్సిపాల్ తో సహా ఉపాధ్యాయ బృందం అంతా బదిలీపై కొత్తవారు వచ్చారని తెలిపారు. కొత్త స్టాఫ్ వచ్చాక పాఠశాల నిర్వహణ గతంలో మాదిరిగా కాకుండా చాలా మెరుగ్గా ఉందని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తమ వంతు సహకారంగా ఈ సహాయాన్ని అందించినట్లు వారు తెలిపారు. ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ పాఠశాలకు ఎంతో కొంత సహకారాన్ని అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండబోయిన అశోక్, బేతు అశోక్, ఎండి .గుంషావలి, కత్రి సుభాష్, వేణువంక వెంకటేశ్వర్లు, పింగిలి కిషోర్, బండారి నాగరాజు, బాలు, నరేటి నరేష్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సహాయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం..

-రెడ్ క్రాస్ చైర్మన్ పీవి ప్రసాద్.

-ప్రజల ప్రాణాలు కాపాడడమే ఎజెండా

-సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తొనుపునూరి సాయి





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్పది అని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్,రెడ్ క్రాస్ రాష్ట్ర మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు రావుల రవిచందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలం లోని ఆర్యవైశ్య భవన్ లో సహాయ ఫౌండేషన్,రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ అధ్యక్షులు చరణ్ గౌడ్ అధ్యక్షతన మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవీ ప్రసాద్,రావుల రవిచందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది సెప్టెంబర్ 25న కేసముద్రం లో పండుగ జరుగుతుందన్నారు.నేటి సమాజం లో యువకులు ఇలాంటి రక్త దాన శిబిరం లు నిర్వహించి ఆదర్శం గా నిలుస్తున్నారని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చని సూచించారు. కేసముద్రం అంటేనే ప్రాణదాత లు గా గుర్తుకు వస్తుందన్నారు.ప్రతి క్యాంపు లో 100యూనిట్లకు తక్కువ గా కాకుండా రక్తం ఇవ్వడం అభినందనీయమన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణభయం నుంచి కాపాడవచ్చుననీ, అవసరమైన రోగులకు,గర్భిణీలకు, సర్జరీ చేయించుకుంటున్న వారికి ఇది మేలును చేస్తుందన్నారు. రక్తదానం ద్వారా రక్తపోటు తగ్గుతుందనీ,గుండె జబ్బుల నుంచి రక్షణ పొందే అవకాశాలు ఉంటాయనీ,అధిక ఇనుము స్థాయిలు గుండెకు హానికరం అవుతాయనీ,వీటిని తగ్గించడంలో రక్తదానం సహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ అల్లం రమ,సహాయ ఫౌండేషన్ వ్యవస్థపాక అధ్యక్షులు తోనుపూనూరి సాయి కృష్ణ,గొర్రె వెంకన్న,కోదండ పాణ,ఇమ్రాన్ గుగులోత్ వీరు నాయక్ తరాల భరత్, ఖ్యాతి, యస్వంత్, ప్రతిభ, లలిత,బాలు, సతీష్, చంటి,ప్రశాంత్, కిరణ్, సుధాకర్, సురేష్, పిప్పి భరత్, విష్ణు, వెంకన్న, రాజేష్, యాకయ్య, దూషంత్, సంజుయ్,కృష్ణ ప్రసాద్,రమేష్ బాబు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పట్టణంలోని 283 వ బూత్ లో బూత్ అధ్యక్షులు రాగటి మత్స్యగిరి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి , మండల అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్ , మండల యువ మోర్చా అధ్యక్షులు ప్రశాంత్ , మైనారిటీ మోర్చా అధ్యక్షులు ఎండి అబ్బాస్, టౌన్ అధ్యక్షుడు లోడి వెంకటయ్య, మండల నాయకులు బొంత కృష్ణ, శ్రీనివాస్, కృష్ణ, యువ నాయకులు శివరాజ్, శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో బుధవారం రోజు స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా దత్తయి పల్లి గ్రామ పంచాయతిలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.డాక్టర్ సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దత్తయి పల్లి, వేల్పుపల్లి, ఇబ్రహీంపూర్, కొనాపూర్, దయ్యం బండ తండా, వెంకటాపూర్, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, గ్రామ పంచాయతీల సిబంది,గ్రామ ప్రజలు పాల్గొని వైద్య పరిక్షలు చేయించుకున్నారు.ఈ వైద్య శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకున్న వారికి రోగ నిర్ధారణను అనుసరించి మందులు అందించారు.

# మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించాలి






-ప్రతీ మహిళకు ఆర్థిక సావలంబన అవసరం.....
-రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి,సాధికారతకు పెద్ద పీట వేస్తుంది....
-ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి....
-జ్యోతి ప్రయోజనాలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య...





**తరంగాలు ప్రతినిధి/జనగామ:**
మహిళలు ఆర్థికంగా,సామజికంగా, సాంకేతికంగా అభివృద్ధి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ మహిళా స్వశక్తితో ఆర్థిక పురోగతి సాధించాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బ్యాంక్ లింకేజీ, పావలా వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగానే కాదు ఆరోగ్య పరంగా కూడా బలంగా ఉండాలని తెలిపారు. మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మనం ఆరోగ్యాంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని అన్నారు. మహిళలు ఒకరి పై ఆధారపడకుండా ఎవరికీ వారు స్వశక్తితో ఆర్థిక స్వేచ్ఛను కలిగి ఉండాలని అప్పుడే మనకంటూ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. మహిళలు సమాజం లో పురుషులతో సమానంగా గౌరవించబడినప్పుడే సమాజం అన్నీ రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నూతంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ను ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటిన్ లోని వంటకాలను స్వయంగా రుచి చుసిన ఎంపీ రుచికరమైన, నాణ్యమైన వంటకాలను ప్రజలకు అందించాలని క్యాంటిన్ నిర్వాహకులను సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్, డిఆర్ డిఏ వసంత, మహిళా సంఘాల ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏబి బర్ధన్ శత జయంతి

-ఏబి బర్ధన్ ఆశయాల కోసం నేటి యువత కృషి చేయాలి
-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్...





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
ఏబి బర్ధన్ శత జయంతిని శివనగర్ లోని తమ్మెర భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ ఏబి బర్ధన్ ఫోటోకు పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ కమ్యూనిస్ట్ నేత ఏ బి బర్ధన్ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ లో చేసి అనేక ఉద్యమాలు నిర్వహించి కమ్యూనిస్ట్ పార్టీ లో చేరి కార్మిక వర్గ పక్షపాతిగా అలుపెరుగని పోరాటాలు చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు.ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులైన చంద్ర రాజేశ్వర్ రావు, ఇంద్రజిత్ గుప్తా లాంటి మహనీయులతో కలిసి పని చేసి ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల కోసం పలు ఉద్యమాలు చేశారు. అనంతరం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్, యు పి ఏ ప్రభుత్వాలా ఏర్పాటులో కీలక పాత్ర పోషించినాడని తెలిపారు.ఏంఏ ఆర్థిక శాస్త్రం లో పట్టభద్రుడైన బర్ధన్ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అనేక సూచనలు చేయడంతోపాటుగా,మతోన్మాధానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాడని ధనిక,పేద తేడా లేని సమసమాజం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడి 20 సార్లకు పైగా అరెస్ట్ అయి 4 ఏళ్ళ జైలు జీవితం గడిపిన నిరాడంబరుడు అని మహారాష్ట్ర కార్మికులు తలా ఇంత పోగుచేసి 20 లక్షల రూపాయలు యిస్తే వాటిని వెంటనే కార్మికుల స్కూల్ కు ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఏబి బర్ధన్ శత జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని అన్ని వర్గాల ప్రజలకు పనాస ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదెల్ల శరత్,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ యాకుబ్, నాయకులు నామోజు వెంకటాద్రి కలకొట్ల రాజు, నాగవెల్లి శంకర్, సిలువేరు రాజేష్, ఇనుగాల శ్వేత, ఇసంపెల్లి వీరస్వామీ ,సిలువేరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసల్ల రాజు,వచ్చాల పూర్ణచందర్ ను పరామర్శించిన చిలువేరు సమ్మి గౌడ్





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఎసల్ల రాజు ఇటీవల ఉప్పరపల్లి నుండి కేసముద్రం స్టేషన్ కి కారులో వస్తుండగా ప్రమాదానికి గురైన రాజు గాయాలవడంతో వైద్యం చేయించుకున్న అనంతరం హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అదేవిధంగా అదే గ్రామానికి చెందిన వచ్చాల ఉమారాణి- సాంబయ్య ల కుమారుడు పూర్ణచందర్ కు ఇటీవల సర్జరీ కావడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు సమ్మి గౌడ్.అనంతరం సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మా నుండి మీకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎసల్ల లింగయ్య,గోనె మోహన్,జీజుల సందీప్, కొమ్మనబోయిన రంజిత్, యానాల అశోక్, గూడూరు వినయ్, ఆవుల రాకేష్,ఏర్పుల శ్రీనాథ్,ఎల్లబోయిన భరత్,ఏనిగ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ ఫార్మసీ కళాశాలలో వరల్డ్ ఫార్మసిస్ట్ డే వేడుకలు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధి రాయగిరి లోని యూనిటీ ఫార్మసీ కళాశాలలో బుధవారం రోజున ఫార్మసిస్ట్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో మాట్లాడుతూ ఫార్మసిస్టులు ఆరోగ్య రక్షణ రంగ వ్యవస్థలలో అంతర్భాగమని ఆరోగ్య అవసరాలు తీర్చడంలో ముఖ్యపాత్ర అని అన్నారు. కళాశాల డైరెక్టర్ పల్లె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఔషధాల వినియోగంలో ఫార్మసిస్టుల పాత్ర గురించి వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ మాట్లాడుతూ




కొత్త ఔషధాల పరిశోధన మరియు అభివృద్ధిలో ఫార్మసిస్టుల పాత్ర గురించి వివరించారు.ఇందులో భాగంగా నిర్వహించిన రంగోలి పోటీలో, ఉపన్యాస పోటీలలో, క్విజ్ పోటీలలో విద్యార్థిని, విద్యార్థులు



ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ప్రియాంక, అనిత, సాహితి, ఇస్మాయిల్, పారిజాత, దివ్య, సుజాత, అమూల్య, అమర్నాథ్, నాగరాజ్, మహేష్, బాలరాజు, ఏవో సునీత పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు



**వనపర్తి తరంగాలు**
వనపర్తి పట్టణం లో పండిత్ దీన్ దయాల్ జయంతిని భాజపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చురాము మాట్లాడుతూ మానవతావాదాన్ని ప్రవచించి బిజెపికి పునాదులు వేసిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సేవలను కొనియాడారు ఆయన చూపిన మార్గంలో కార్యకర్తలు నడవాలన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు నారాయణ, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకటరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పెద్దిరాజు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# నేడు చాకలి ఐలమ్మ 129వ జయంతి

### -గడీల దొరలను గడ గడ లాడించిన అగ్నికణం ఐలమ్మ





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహా నిర్మాణ కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్ చాకలి ఐలమ్మ 129వ జయంతిని గురువారం రోజు అన్ని వర్గాల ప్రజలం అందరం కలిసి ఘనంగా నివాళులు అర్పిద్దాం అని అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నగేష్ పత్రికల వారితో మాట్లాడుతూ 'తెలంగాణ రైతాంగ పోరాటంలో అగ్నికణంగా ఐలమ్మ పేరు నిలిచిపోతుందని బహుశా ఆమె ఊహించక పోవచ్చు.విసునూరు దొరల ఆగడాలను ఎదురించడం లో ఐలమ్మ చూపిన తెగువ ఎందరికో స్ఫూర్తి దాయకం ఆమె చూపిన స్ఫూర్తి తోనే ఎందరో ఉద్యమాల బాట పట్టారు'.భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన పోరాటంలో ముందు బాగాన నిలబడి పోరాడిన వీరానారి చాకలి ఐలమ్మ. ఆనాడు నిజాం నావాబులకు జమీందారులకు వ్యతిరేఖంగా జరిగిన తెలంగాణ విప్లవ రైతాంగ సాయుధ పోరాటంలో తన ఇల్లునే కార్యాలయంగా మార్చి తన కుటుంబాన్ని సైతం పోరు బాటలో నడిపించిన ఐలమ్మ పాలకుర్తిలో 1919 లో నిరుపేద కుటుంభంలో జన్మించింది. వెట్టి చాకిరీకి వ్యతిరేఖంగా విసునూరు దేశ్ ముఖ్ నాడు నల్లగొండ పరిధిలో నేడు జనగామ ప్రాంతంలో ఉంది. దౌర్జన్యాలకు గాడిల పాలనకు వ్యతిరేఖంగా పోరు సలిపిన పోలికేక మన చాకలి ఐలమ్మ చివరి దాకా పోలీస్ దాడులను, గుండాల ఆగడాలను సంఘం అండదండలతో ప్రజల తోడ్పాటు తో చివరిదాకా పోరాడింది. పెల్లు బిక్కిన తెలంగాణ రైతాంగా పోరు బాటలో ఖనఖన మండే నిప్పుకణం ఐలమ్మ ఆమె చూపించిన ధైర్య సాహసాలు ఎన్నో గ్రామాల ప్రజలకు ఉత్తెజాన్ని ఇచ్చాయి. చేతికి వచ్చిన పంటను దోచుకునే విసునూరు దొర ప్రయత్నాన్ని నాటి కమ్యూనిస్ట్ పార్టీ నాయకులైన ఆరుట్ల రామచంద్ర రెడ్డి, భీమిరెడ్డి నర్సింహ్మా రెడ్డి సాగించిన పోరాటాలు పల్లే పల్లేలో కొనసాగాయి దొరలు చెప్పిందే చట్టం చేసిందే శాసనంగా నడుస్తున్న రోజుల్లో రాక్షస రాజాకార్, ఖాసీం రిజ్వి ఏర్పాటు చేసిన సైన్యాన్ని, విసునూరు దేశ్



ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డి ఆగడాలను ఎదురించిన ధీర వనిత ఐలమ్మ. ఆత్మగౌరవంతో ఆమె చేసిన పోరాటం నేటి తరాలకు ఆదర్శం కావాలి అని ఎలిమినేటి నగేష్ అన్నారు.

## ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్లో దసరా ఉత్సవాల ప్రారంభం...

### -భూమి పూజతో ఘన ప్రారంభం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం గత 26 సంవత్సరాలుగా ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది కూడా దసరా ఉత్సవాలు పర్వదినం సజావుగా జరిగే విధంగా బుధవారం భూమి పూజతో ప్రారంభమయ్యాయి. ఎన్ ఎస్ పి క్యాంపు గ్రౌండ్లో భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ప్రత్యేక పూజలు చేయబడగా, పూజా కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, కుల సంఘాల ప్రతినిధులు, హిందూవాహిని, ఆర్ఎస్ఎస్ సభ్యులు, జాతీయవాదులు, విద్యావేత్తలు వంటి అనేక రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. హిందూ ఉత్సవ సమితి కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రముఖ పాత్ర వహించారు.దసరా వేడుకల సందర్భంగా జమ్మి పూజ, రావణ దహనం, అద్భుతమైన క్రాకర్స్ షో తోపాటు ముఖ్య వక్తల సందేశం ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. హిందూ ఉత్సవ సమితి అన్ని వర్గాల ప్రజలను ఈ ఉత్సవాల్లో భాగస్వామ్యంగా ఉండాలని కోరింది. దసరా ఉత్సవాలు పట్టణ ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని కోరుతూ, ప్రత్యేకంగా రావణ దహనం కార్యక్రమంలో పాల్గొనాలని ఉత్సవ సమితి విజ్ఞప్తి చేసింది.

## పోషణ మాసం కార్యక్రమం...

### -సీతారాంపురం అంగన్వాడీ కేంద్రం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సెప్టెంబర్ 25న ఐసిడిఎస్ మిర్యాలగూడ (యునిట్) ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ మమతా ఆదేశాల ప్రకారం, పోషణ మాసం కార్యక్రమం సీతారాంపురం సెక్టార్ పరిధిలోని సీతారాంపురం 1-3 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించబడింది.ఈ సందర్భంగా, సూపర్వైజర్ సిహెచ్ పద్మ ,తల్లులకు కొన్ని ముఖ్యమైన అంశాలను వివరించారు. తల్లులు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, హ్యాండ్ వాష్ స్టెప్స్ గురించి అవగాహన పొందాల్సిన అవసరం ఉందని, అలాగే అంగన్వాడీ కేంద్రంలో అందించిన పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**తల్లులకు మరింత సమాచారం:**
బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలి.
ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలి.
పిల్లలు వయసుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ ఎత్తు ఉండాలని తల్లులకు గుర్తుచేశారు.

**కార్యక్రమంలో పాల్గొన్న వారు:**
1. సూపర్వైజర్: సిహెచ్ పద్మ
2. అంగన్వాడి టీచర్: సిహెచ్ చంద్రకళ
3. ఆశ కార్యకర్త: నాగమణి
4. గర్భిణీలు, బాలింతలు మరియు ఇతరులు

ఈ కార్యక్రమం ద్వారా తల్లులకు మరియు పిల్లలకు అవసరమైన ఆరోగ్య సూత్రాలు తెలియజేయడం జరిగింది.


## కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసింది

### -బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలేటి భవాని శంకర్



**పినపాక/ తరంగాలు**
కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని, ప్రభుత్వ వైద్యశాలలో సరైన సదుపాయాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భవాని శంకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బుధవారం ఆ పార్టీ నాయకులతో కలిసి పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ రోగులను అడిగి పూర్తిస్థాయి వివరాలు తెలుసుకున్నారు. 24 గంటలు సేవలందించే హాస్పటల్లో కేవలం ఒకే ఒక డాక్టర్ ని నియమించి చేతులు దులుపుకుందన్నారు. ఈ హాస్పిటల్ లో ముగ్గురు డాక్టర్లు నియమించాల్సి ఉండగా కేవలం ఒకే ఒక డాక్టర్ ను నియమించిందన్నారు. ఉన్న ఒకే ఒక్క డాక్టర్ పై పని భారం పడుతుందన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను నింపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతపంటి సత్యం, వెన్న కాశిరెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ లు నిర్మించాలని రైల్వే అధికారులను కోరిన ఎమ్మెల్యే



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
మహబూబాద్ నియోజకవర్గంలో మహబూబాద్ నుండి కేసముద్రం వెళ్ళు రైల్వే లైన్ మధ్యలో ఉన్నటువంటి గ్రామాలు అన్నారం,సర్వాపురం గ్రామాల వద్ద రైల్వే అండర్ పాస్ లు లేకపోవడంతో రైతులు,ప్రజలు,పశువులు ట్రాక్ దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇటీవల అటువైపు నుంచి వెళు తున్నటువంటి గొర్ల కాపరికి అలాగే గొర్రెలు రైలు ప్రమాదంలో మరణించారు.నిత్యం గొర్ల కాపర్లు,రైతులు బిక్కుబిక్కుమంటూ రైల్వే లైను దాటడానికి భయప్రాంతులకు గురవుతున్నారు.కొన్ని సందర్భాల్లో ట్రాక్ దాటుతుండగా ప్రమాదాలు కూడా తరచూ సంభవిస్తూనే ఉన్నాయి.ఇట్టి సమస్యపై మహబూబాబాద్ శాసనసభ్యులు మురళి నాయక్ రైల్వే అధికారులు చొరవ తీసుకొని అండర్ పాస్ లు నిర్మించాలని సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం భర్తేష్ కుమార్ జైన్ నీ ను కోరారు.దీనికి సానుకూలంగా స్పందించించిన రైల్వే డిఆర్ఎం అధికారి భర్తేష్ కుమార్ జైన్ ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఎమ్మెల్యే వెంట జిల్లాల నాయకులు రమేష్ చందర్ రెడ్డి కూడా ఉన్నారు.

## 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజి ఎమ్మెల్యే రేగా కాంతారావు








**పినపాక/తరంగాలు**
మణుగూరు మండల పరిధిలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నీ బుధవారం బి ఆర్ ఎస్ పార్టి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే సందర్శించాడు. ఆస్పత్రి వార్డు ల్లో ఉన్న పెషెంట్లని , విష జ్వరాలతో బాధపడుతున్న వారి యొక్క ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టు కుమారుడికి. రక్తకణాలు పడిపోవడంతో పరామర్శించారు. ఆసుపత్రి సూపరెంటెడ్ తో మాట్లాడి ప్రజలకి మెరుగైన వైద్యం అందించి వారికి ఎటువంటి ఆసౌకార్యాలు కలిగించకుండా చర్యలు తీసుకొని రోగాల బారిన పడిన ప్రతి ఒక్క పేషెంట్ కి మెరుగైన వైద్యం అందించాలని చెప్పి, వార్డు వార్డు తిరిగి ప్రతి ఒక్క పేషంట్ తో మాట్లాడి అడిగి తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు .

## ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పాత పట్టణం యూత్ గణనాధుని నిమర్జనం

### -వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణంలోని(ఓల్డ్ సిటీ) యూత్ వారు నెలకొల్పిన గణనాథుని నిమజ్జనం వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణం యూత్ సభ్యులు, ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.పాత పట్టణం యూత్ సభ్యులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని పాత పట్టణం(ఓల్డ్ సిటీ)సభ్యులు ఇంద్రధనస్సు లాంటివారన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజపల్లి గ్రామానికి చెందిన బోడిగే చక్రపాణి కూతురు బోడిగే పారిజాత అకస్మాత్తు గా మృతి చెందగా వారి యొక్క కుటుంబ సభ్యులకి,ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ లింగరాజుపల్లి ప్రముఖులు,యువత, ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే గంధ మల్ల చెరువుకు నీరు

**-యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహా గౌడ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి ఫలితంగానే ఆలేరు నియోజకవర్గంలో అతి పెద్దదైన గంధమల్ల చెరువు నిండి అలుగు పోస్తుందని కాంగ్రెస్ నాయకులు యాదగిరిగుట్ట టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహా గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనడానికి గంధ మల్ల చెరువు ఉదాహరణ అని వర్షాలు లేక ఇబ్బందుల్లో ఉన్న రైతులు కష్టాలను చూసి రైతు బిడ్డ అయిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో మాట్లాడి మల్లన్న సాగర్ నుంచి వచ్చే జలాలను గంధమలకు మళ్లించి చెరువును నింపడంలో యాదగిరిగుట్ట రాజాపేట ఆలేరు మండల ప్రజలు రైతాంగం అంత ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారు.

## ప్రజా సమస్యలపై పనిచేసి పదవులకు వన్నె తేవాలి





**-కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయ రాములు గౌడ్**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో కల్లుగీత వృత్తిలో పుట్టి నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తున్న కల్లుగీత కార్మిక సంఘం నాయకులైన పచ్చిమట్ల మదర్ గౌడుకి ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గాను మరియు తండ పాండురంగం గౌడ్ ,సిల్వర్ బాల్రాజ్ గౌడ్, ఇల్లందుల మల్లేశం గౌడ్ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంలో డైరెక్టర్లుగా ఎన్నికైన శుభ సందర్భంగా బుధవారం రోజు మోటకొండూరు మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం మోటకొండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో వారికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు గౌడ్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ కల్లుగీత వృత్తి సమస్యలపై పనిచేస్తున్న నాయకులకు పదవులు ఇవ్వడం చాలా సంతోషకరమని వారు పదవులకు వన్నె తెచ్చే పద్ధతిలో నిరంతరం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సన్మాన గ్రహీతలు పచ్చిమట్ల మదార్ గౌడ్, తండ పాండురంగము గౌడ్, సిల్వర్ బాలరాజు గౌడ్ లు మాట్లాడుతూ మా పనిని గుర్తించి మాకు పదవుల అందించిన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలుపుతున్నామని అదేవిధంగా మా ఎన్నిక సందర్భంగా సంతోషంతో మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన సంఘానికి ధన్యవాదాలు మాపై చూపిన ప్రేమకు అనురాగానికి మేము కూడా నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తామని పదవులకు వన్నెతెచ్చే పద్ధతుల్లో గుర్తింపు తెచ్చే పద్ధతుల్లో ఉంటామని తెలిపారు. ఇట్టి కార్యక్రమం సంఘం మండల అధ్యక్షులు బొడిగె బిక్షపతి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ గౌడ్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కోల వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు కొమ్మ గాని దశరథ గౌడ్, మండల నాయకులు గాజుల బాలరాజు,కళ్లెం యాదగిరి, గాధగాని వెంకటేష్, పచ్చిమట్ల రమేష్, గుండ్లపల్లి శ్రీశైలం, కల్లూరి సత్యనారాయణ, అయిలి సత్యనారాయణ, బబ్బూరి సత్యనారాయణ, లోడే ఉప్పలయ్య,వంగాల స్వామి, దూడల కొమరయ్య, తండ రాములు, బొలగాని రాములు, బిస నరహరి, ఈ పాండరి, కళ్లెం ఐలయ్య, కళ్లెం వెంకటేష్, పచ్చిమట్ల అమరేందర్, పచ్చిమట్ల బాబు, పోతాగాని సత్యనారాయణ, మల్లం కృష్ణ, ఆలేటి నరసింహులు, ఈరగాని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**-ఫలించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రయత్నం**
**-జలకలను సంతరించుకున్న కాలువలు,చెరువులు,కుంటలు**
**-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు, రైతులు**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువులోకి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చొరవతో చెరువు నిండి మత్తడీ దూకుతుండడంతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్నసాగర్ నుండి గంధమల్లకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు మార్కెట్ కమిటీ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుని,కోమటిరెడ్డి వెంకటరెడ్డిని,ఎంపీ చామల కిరణ్ కుమార్ ని కోరగా, కోరిన 10 గంటలల్లో నీటిని విడుదల చేసారు. దీంతో ఆలేరు నియోజకవర్గ ప్రజలు,రైతులు సంతోషం వ్యక్తం చేశారు.గంధమల్ల చెరువు నిండి మత్తడి పోస్తూ కింద ఉన్నటువంటి పలు గ్రామాల చెరువులు, కాలువలు, నిండి జలకళ ను సంతరించుకుంటున్నాయి. అంతముందుకు జగదేవ్ పూర్, మండలం గంధమల్ల సమీపంలో ఉన్నటువంటి మదన దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెలంగాణ రాష్టం ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డికి, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రజలు రైతులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి

**-మోత్కుర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మండలం బుధవారం రోజు పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా, బిజెపి జిల్లా నాయకులు శ్రీనివాస్ గుప్తా, తదితర బిజెపి మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## దీనదయాళ్ ఉపాద్యాయ గొప్ప స్ఫూర్తి ప్రదాత..



**తరంగాలు/తొర్రూరు...** బీజేపీ పూర్వపు జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనధయాళ్ ఉపాద్యాయ జయంతి సందర్భంగా ఈరోజు బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు 'మెగా మెంబర్ షిప్ డ్రైవ్ ' నిర్వహించడం జరిగింది.బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు అని , ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల వాతావరణం ఉందని,విశేష స్పందన లభిస్తోంది అని తెలిపారు.బీజేపి జనసంఘ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ పండిట్ దీనధయాళ్ ఉపాద్యాయ జయంతి సందర్భంగా ఈరోజు ధేశ వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు ప్రతీ బూత్ లో విస్తృతంగా పర్యటించి ప్రతీ బూత్ లో వంద మందిని సభ్యులుగా చేర్పించాలని జాతీయ పార్టీ నిర్ణయించింది అని తెలిపారు.పాలకుర్తి నియోజక వర్గంలో బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా సభ్యత్వ నమోదు లో పాల్గొని జిల్లాలో అత్యధిక సభ్యత్వ నమోదు చేయించేందుకు కంకణబద్దులై కష్టపడి పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. ధీనధయాళ్ ఉపాధ్యాయ గారు జీవించినంత కాలం పార్టీ కోసం క్రృషి చేశారని,ఏకాత్మతా మానవతా వాదాన్ని పార్టీ సిద్దాంతం గా అందించి బీజేపీ పార్టీ నేటి పటిష్ట స్థితికి ఆనాడే గట్టి పునాది వేసిన మహానీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జిలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పైండ్ల రాజేష్,కాగు నవీన్,రాయపురం రాజకుమార్ , గట్టు రాంబాబు,చెన్నోజు విజయ్ కుమార్, పప్పుశెట్టి సంతోష్, కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, భాస్కరా చారి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి గ్రామంలో అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు

**-భారీ బ్లాస్టింగ్ లతో దద్దరిల్లుతున్న కాట్రపల్లి గ్రామం**
**-అనుమతులు గోరంత తవ్వేది కొండంత, పట్టించుకొని రెవిన్యూ, మైనింగ్ అధికారులు**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యాజమాన్యం అక్రమంగా రెవిన్యూ నియమ నిబంధనలకు విరుద్ధంగా, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ అనుమతులు తీసుకోని, ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు చేపడుతున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.. భారీ రింగ్ బ్లాస్టింగ్ లు చేయడంతో గ్రామం మొత్తం ఉలిక్కి పడుతుందని కాట్రపల్లి గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు, పర్యావరణం అనుమతులు, మైన్స్ సేఫ్టీ, అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నారనీ అదే విధంగా కలుషితమైన కెమికల్ నీటిని మోటార్ల ద్వారా అర్పణపల్లి గ్రామం వట్టి వాగులోకి వదులుతు పర్యావరణం కలుషితము చేస్తున్నారనీ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు.. గ్రానైట్ క్వారీ చుట్టూ పక్కల రైతుల పంట పొలలు దెబ్బ తింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. భారీ బ్లాస్టింగ్ తో గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్, ఇల్లులు బిటలు వారుతున్నాయని గ్రామం ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇట్టి విషయం పై కాట్రపల్లి గ్రామనికి చెందిన కేసముద్రం మండలం పీసీసీ సభ్యులు దస్రు నాయక్ జిల్లా కలెక్టర్ గారికి ఈ గ్రానైట్ క్వారీ వల్ల కాట్రపల్లి గ్రామానికి భారీ నష్టం జరుగుతుంది అని గ్రీవెన్స్ సెల్ లో పిర్యాదు చేయడం జరిగింది.. గతంలో ఈ గ్రానైట్ క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల భారీ రింగ్ బ్లాస్టింగ్ జరగడంతో కార్మికుల ప్రాణాలతో పాటు గాయాలు అయిన సందర్భాలు కూడా ఉన్నాయి గ్రామస్తులు చెబుతున్నారు.. ఈ గ్రానైట్ క్వారీ పై గ్రామానికి చెందిన కొంతమంది యువకులు మైన్స్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయగా, మైన్ సెప్టి అధికారులుపరిశీలించి గ్రానైట్ క్వారిని సిజ్ చేసినట్టు ఆరోపనులు వినిపిస్తున్నాయి.. ఇప్పటికి అయినా రెవిన్యూ, మైనింగ్ అధికారులు స్పందించి ఈ గ్రానైట్ క్వారీ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, యూవజన సంఘాలు కోరుతున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మికతనికి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/**
పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిసర ప్రాంతాలను మరియు డ్రైనేజీ నిర్మాణం పనులను స్వయంగా పరిశీలించారు.. అనంతరం ఆసుపత్రి లోని అన్ని వార్డులు మరియు ల్యాబ్ . ఎక్స్రే రూమ్ . ఫార్మసీ. ఆపరేషన్ థియేటర్స్ ను తనిఖీ చేశారు..డాక్టర్స్ రూమ్స్ కు వెళ్లి డాక్టర్స్ తో రోగుల వివరాలు వారికి అందుతున్న వైద్యంపై డాక్టర్లతో చర్చించారు.. ఆసుపత్రిలోని వైద్యం కోసం వచ్చిన చిన్నారులను వృద్ధులను గర్భిణీ స్త్రీలను ప్రతి ఒక్కరిని ఆప్యాయతంగా పలకరిస్తూ వైద్య సేవలపై ఆరా తీశారు .. ఆసుపత్రిలోని మందులకొరత లేకుండా చూడాలని డాక్టర్స్. హాస్పిటల్ సిబ్బంది ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని కోరారు .. ఆసుపత్రి లోపలమరియు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు.. ప్రభుత్వాసుపత్రిలోని నూతనంగా నిర్మిస్తున్న దయాలసిస్ సెంటర్ యొక్క పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వీలైనంత త్వరలో దయాలసిస్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని సూచించారు . అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని ప్రధాన సమస్యలను కలెక్టర్ గారికి డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు వివరించగా త్వరితగతిన పనులను పూర్తి చేపిస్తానని కలెక్టర్ తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు.. జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మరియు



వివిధ శాఖల అధికారులు ఆసుపత్రి సూపర్డెంట్ . ఆర్ ఎం ఓ.డాక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తడకమళ్ళకు ఆర్టీసీ బస్ సౌకర్యం లేకపోవడంపై ఆగ్రహం...

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**




మాడ్గులపల్లి మండలం, తడకమళ్ళ గ్రామస్తులు ఎప్పటినుండో ఆర్టీసీ బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి పల్లెవెలుగు (ఎర్ర) బస్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు నిత్యం నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 4 కిలోమీటర్ల దూరంలోని తక్కెళ్ళపాడుకు మాత్రమే బస్సులు రాగా, ఆ దూరం కూడా బస్ మళ్లించకుండా తడకమళ్ళకు ఎందుకు పంపలేకపోతున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.తడకమళ్ళ మీదుగా సుర్యపేటకు కూడా ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ని విన్నవించారు. "మిర్యాలగూడ నుండి సుర్యపేటకు వెళ్లే బస్సులు తడకమళ్ళ మీదుగా నడిపించగలిగితే విద్యార్థులకు, ప్రజలకు ప్రయాణం సులభం అవుతుంది," అని గ్రామస్తులు తమ విఘ్నప్తిని తెలిపారు. విద్యార్థులు కాలేజీలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడుతుండగా, మహిళలు పల్లె ప్రాంతాల నుంచి మిర్యాలగూడ పట్టణానికి వెళ్లే ప్రతి రోజు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.తడకమళ్ళ, మాడ్గులపల్లి మండల పరిధిలోని ఇతర గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు రావడం లేదని, ఈ విషయంలో వెంటనే స్పందించి ఎమ్మెల్యే బిఎల్ఆర్ తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. "4 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండగా బస్సు ఆగకుండా వెళ్లడంలో ఎంత డీజిల్ ఖర్చు అవుతుంది?" అని ప్రశ్నిస్తూ ప్రజలు బస్సు సౌకర్యంపై ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరుతున్నారు.

## క్షేత్రస్థాయిలో కాలువలు, చెరువులను, సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య








**తరంగాలు,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల చెరువును పరిశీలించి పూజలు నిర్వహించిన అనంతరం క్షేత్రస్థాయిలో రాజపేట మండలం కాల్వపల్లి,పొట్టిమర్రి,గౌరయిపల్లి గ్రామానికి వెళ్లే కాలువ,తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామం నుండి క్రింది గ్రామాల చేరువుల్లోకి వెళ్లే కాలువలను, తుర్కపల్లి మండలం దేవోజి నాయక్ తండా, కొత్తబాయి తండా, గండిచేరువు తూమును, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శించారు. కాలువల వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత తుర్కపల్లి మండల కేంద్రంలో అధికారులతో క్షేత్రస్థాయిలో గొలుసు కట్టు చెరువులను మ్యాప్ ద్వారా పరిశీలించారు. ఒక చెరువుతో మరొక చెరువులో నీరు నిండేలా చూడాలని అధికారులకు సూచించారు. దానికి సంబంధించిన పూర్తి నివేదికను అందించాలని అధికారులకు సూచించారు.

## దుర్మార్గులు అడ్డా గా చేసుకున్న పాఠశాల



**తరంగాలు ప్రతినిధి, వెంకటాపురం :-**
మండల పరిధిలోని కొత్త కాలనీ ప్రాథమిక పాఠశాల సాయంత్రం బడి ముగిసిన తర్వాత అక్రమార్కులకు అడ్డాగా మారింది. మందు సిగరెట్ లాంటి మత్తు పదార్థాలు ప్రతిరోజూ ఉదయాన్నే వచ్చిన పిల్లలకు తారసపడతున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి కథనం ప్రకారం మంగళవారం సాయంత్రం బడి సమయం ముగిసిన తరువాత తాళాలు వేసుకొని వెళ్లిన తరువాత అక్రమార్కులు బడి చుట్టూ కాంపౌండ్ గోడ లేకపోవడం వల్ల ప్రతిరోజు ఆసాంఘిక కార్యకలాపాలకు కొనసాగిస్తున్నారు. పిల్లల బాత్రూంలో సిగరెట్ పీకలు స్కూల్ మైదానంలో తాగి పడేసిన కాళీ మందు సీసాలు వాడి పడేసిన నిరోధులు ప్రతిరోజూ తారసపడతూ ఇబ్బంది కి గురి చేస్తున్నాయి గ్రామస్తులు,పిల్లల తల్లితండ్రులు ఈ యొక్క చేష్టలకు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనుండి అయినా ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా ఉండాలని ప్రధానోపాధ్యాయురాలు గ్రామస్తులను పై అధికారులను, పోలీసులను కోరుకుంటున్నారు.

## మణుగూరులో గంజాయిని పట్టుకున్న పోలీసులు





**పినపాక/తరంగాలు**
మణుగూరు హనుమాన్ టెంపుల్ సమీపంలో 12 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. రెండు ద్విచక్ర వాహనాలపై నలుగురు గంజాయి రవాణా చేస్తుండగా ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విశ్వసనీయ సమాచారం మేరకు పట్టుకున్నారు. వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు, 12 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి తెలంగాణ సరిహద్దు అయిన ఆంధ్ర ఒరిస్సా ప్రాంతం నుండి గంజాయి రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. ఈ గంజాని మహబాద్ జనగామ కు తరలిస్తున్నట్లు గా అధికారులు భావిస్తున్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## వినాయక కమిటీ సభ్యులను సన్మానించిన బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆత్మకూరు పాత పట్టణంలోని(ఓల్డ్ సిటీ)వినాయక కమిటీ సభ్యులను సన్మానించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్.ఈ కార్యక్రమంలో బీజెవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్,నాతి స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన బొలిశెట్టి నరసింహారావు



**పినపాక/తరంగాలు**
పినపాక మండల మాజి పి ఎ సి ఎస్ ఛైర్మన్ సీనియర్ నాయకులు బోలిశెట్టి నరసింహారావు హైదరాబాదులో గాంధీభవంలో మర్యాదపూర్వకంగా తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మహేష్ కుమార్ గౌడ్ ఎంతో నిబద్ధలతో పనిచేసే ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని పేదల పక్షాన నిలబడే గొప్ప మహోన్నత వ్యక్తి అని ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసం అనుక్షణం పోరాడే తపనతో తన జీవితంలో ఎన్నో పదవులను కోల్పోయినా కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి నేడు వారికి కాంగ్రెస్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ఎంతో సంతోషం ఉందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పక్షాన నిలబడే పార్టీ అని పేదల అభ్యున్నతికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు సమచితమైన స్థానం కల్పించే పార్టీ అని అగ్రవర్ణ సమాజం సైతం పక్కనపెట్టి ఒక బీసీ సామాజిక వర్గానికి ఎంత గొప్ప పదవికట్ట పెట్టాంటం ఎంతో ఆనందంగా ఉంది అని వారు ఆనందాన్ని వ్యక్తపరిచారు. భారతదేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ స్వతంత్ర భారతావనిలో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కులాలు మతాలతో రెచ్చగొట్టే పార్టీలకు పాపం కడుతున్న ఈ ప్రజలు ఈ రోజుల్లో తాను కష్టపడి పనిచేసిన పార్టీని నమ్ముకుని అంచలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి స్థాయికి ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో ఎన్నో గొప్ప ఉన్నతమైన పదవులు ఆశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను బొలిశెట్టి భాస్కర్ పీసీసీ వార్ రూమ్ ఇన్చార్జి మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ వ్యక్తిత్వం చాలా గొప్పదని సామాజిక దృక్పథం కలిగిన గొప్ప వ్యక్తిని అట్టడుగు వర్గాల అభ్యుదయకి పాటుపడే కార్యక్రమంలో తాను ఎప్పుడూ ముందుంటాడని తాను కష్టపడిన కష్టాన్ని చూసి నేడు కాంగ్రెస్ పార్టీ తనకు పిసిసి అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ఎంతో ఆనందంగా ఉందని సోనీయమ్మ నాయకత్వం రాహుల్ గాంధీ సారధ్యంలో మీరు ఇంకా ముందుకు పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు.ఈ సన్మాన కార్యక్రమం లో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత



**తరంగాలు ప్రతినిధి /చెన్నూర్**
మందమర్రి పట్టణ యాపిల్ ప్రాంతంలోస్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాలలో భాగంగా బుధవారం నాడు యాపల్ ఎస్బిఐ బ్యాంక్ ప్రక్కన గల ఓపెన్ జిమ్ మరియు చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ ప్రాంతం నందు మాస్ క్లీన్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు మరియు ఎస్బిఐ యాపల్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ. పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, మున్సిపల్ ఇంజనీర్ సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్లు ప్రదీప్ కుమార్, పున్నం చందర్, వసంత్, హెల్త్ అసిస్టెంట్ సమీర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ రాజశేఖర్, సిస్టం మేనేజర్ శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ , డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్యాంబాబు, ఎం ఐ ఎస్ ఆపరేటర్ కుమార్, సిస్టం అసిస్టెంట్ ప్రభాకర్, ఇన్చార్జి టిఎంసి రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

## జయముఖిలో అంతర్జాతీయ

# ఫార్మసీ దినోత్సవం...




**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :**



నర్సంపేట మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ ఫార్మసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ వాసుదేవ మూర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జనరిక్, ఆయుర్వేదిక్ మందుల యొక్క ప్రాముఖ్యత గురించి, మందుల వాడకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు క్లుప్తంగా వివరించారు. అధ్యాపకురాలు స్మిత మాట్లాడుతూ యాంటీబయోటిక్స్ యొక్క అతి వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. కళాశాల విద్యార్థినిలు కీర్తన మాట్లాడుతూ ఓటీసీ డ్రగ్స్ ఫార్మసిస్ట్ ని సంప్రదించి వినియోగించాలని తెలిపారు. ఉమేరా సభ మాట్లాడుతూ సమాజంలో ఫార్మసిస్ట్ యొక్క పాత్రను వివరించారు. పేషెంట్ కి ఫార్మసిస్ట్ కౌన్సిలింగ్ ఇచ్చి మందులు ఏ విధంగా ఉపయోగించాలో వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మయ్య చిత్రపటానికి నివాళులర్పించిన...

**-పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి...**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :-**

నెక్కొండ మండలం సాయి రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ బండారుపల్లి శ్రీనివాసరావు, చెంచా రావు తండ్రి బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం బ్రహ్మయ్య పెద్దకర్మ కార్యక్రమానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఎ జి పి అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,ఓబీసీ మండల రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కూసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, గంధం సుధాకర్,చల్ల పాపిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి,దొడ్డ విజయ్,తాళ్లూరి నరసింహస్వామి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ (వర్క్ )ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్,మాజీ వార్డు సభ్యులు నెక్కొండ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్,మండల్ యూత్ నాయకులు బూరుగు నరేష్, చిన్నూరి కార్తీక్,శీను,సాయి రెడ్డి పల్లి గ్రామ పార్టి నాయకులు బిచ్చ నాయక్, పెళ్లి రవి.పొనుగోడు సురేష్, సంజీవరెడ్డి.కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**-ఎం ఎల్ హెచ్ పి - మమత**



**నర్సింహులపేట- తరంగాలు**

నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జ్వర పీడితుల వద్ద రక్త నమూనాలు సేకరించి,ఉచిత మందులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఎం ఎల్ హెచ్ పి మమత మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేడివేడి ఆహార పదార్థాలు తినాలని చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు వహించాలని, గ్రామంలో డ్రై డే పాటించి పాత టైర్లు, కొబ్బరి చిప్పలు,డ్రమ్ములలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని లార్వాన్ని నిర్మూలించాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం నాగలక్ష్మి, ఆశా వర్కర్ సుజాత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశానికి బయలుదేరిన బీసీ నాయకులు

**-కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన చేయడం తో పాటు బీసీ రిజర్వేషన్ల పెంపు జరగాలి...**

**-బీసీ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**

హైదరాబాద్ లోని బేగంపేటలో ఉన్న హెూటల్ టూరిజం ప్లాజాలో బుధవారం జరుగుతున్న బీసీల రాష్ట్ర స్థాయి సమావేశానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జరిగిన బీసీల రాష్ట్ర స్థాయి సమావేశానికి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలోని వివిధ మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ లు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్జ మాట్లాడుతూ హైద్రాబాద్ లోనీ బేగంపేట టూరిజం ప్లాజా హెూటల్ లో బీసీఏ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీల రాష్ట్రస్థాయి సమావేశానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరు అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలనే ప్రధాన డిమాండ్ తో ఈనెల 25న చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతో విషయం తెలుసుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీ సంఘం నాయకులతో చర్చించి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని కోరడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర బీసీ ప్రజానీకానికి సెప్టెంబర్ 25 న జరిగే కులగనన మార్చ్ ను బీసీల రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశంగా మార్చడం జరిగిందని జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారని అన్నారు. అత్యంత కీలకంగా జరిగే ఈ సమావేశానికి రాష్ట్రంలోని బీసీ మేధావులు, వివిధ బీసీ సంఘాల నేతలు, కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పాల్గొనాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ జిల్లాలోని పలు మండలాలతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ నాయకులు హైదరాబాద్ కు వెళ్లడం జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బీసీ లకు మాట ఇచ్చిన విధంగా తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా సమగ్ర కులగణన బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డ్యాగల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కురిమిళ్ల రమేష్, గీసుగొండ మండల నాయకులు కర్ణకంటి గణేష్ చారి, నాయకులు నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కలకొండ సత్యం, నెక్కొండ మండల నాయకులు మర్రి క్రాంతి కుమార్, దుగ్గొండి మండల నాయకులు కొలిపాక సుధాకర్, వీరకోటి, వీరభద్రయ్య, సునీల్, సంపత్ లతో పాటు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :**

నల్లబెల్లి మండలం గుండ్ల పహాడ్ గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్, సీనియర్ నాయకులు చల్లా యాదగిరి మృతి పట్ల నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాదగిరి పార్థివ దేహానికి పెద్ది సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న చల్ల యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిఎస్ఎస్ చైర్మన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఆత్మకూరు(ఎం)పాత పట్టణం(ఓల్డ్ సిటీ)గణనాధుని నిమజ్జనం

**-1,00,116 రు.లు పలికిన ఓల్డ్ సిటీ గణ నాధుని లడ్డు.**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణం గణ నాధుని నిమజ్జనం మహెూత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు(ఎం) పాత పట్టణంలోని(ఓల్డ్ సిటీ)గణ నాధుని నిమజ్జన మహెూత్సవాన్ని మంగళవారం రోజు రాత్రి ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గణ నాధుని లడ్డు వేలం పాటలో సుజాత కిరాణం ప్రొపరైటర్ మురారిశెట్టి సింధురవలి - శ్రావణ్ కుమార్ దంపతులు 1,00,116 రూపాయలకు,శాలువాను ఎలగందుల లక్ష్మి విజయ్ 7516 రూపాయలకు, చిన్న గణపతి లడ్డును గట్టు కృష్ణవేణి ఇస్తారి 10,116 రూపాయలకు కైవసం చేసుకోగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లైటింగ్, ప్రముఖ ఫోక్ సింగర్స్ క్లైమెంట్ , తెలంగాణ తేజ్ ప్రియలు పాడిన పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తరంగాలు ప్రతినిధి భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ వలిగొండ 1977 - 78 బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జూబ్లీహిల్స్ లో రిక్రియేషన్ క్లబ్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు బంధారపు లింగస్వామి,ముఖ్య అతిథిగా కే.రవీందర్ రెడ్డి,ఆర్గనైజర్లు డాక్టర్ బాలశౌరి, కె నాగిరెడ్డి, విశిష్ట అతిథులు వి శ్రీధర్ రావు, వి రవీందర్, ఎం యాదయ్య, భాను ప్రకాష్ రెడ్డి,దంతూరి సత్తయ్య గౌడ్,పోలు నాగయ్య, బి.బిక్షపతి, బి. శ్రీరంగం, లక్ష్మీబాయి,అరుణ, శోభ, పద్మ, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై తమ సుఖ దుఃఖాలను పాలు పంచుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకున్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం స్ఫూర్తిదాయకం.

**- బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి.**

**- బిజెపి హనుమకొండ జిల్లా కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.**



**తరంగాలు ప్రతినిధి/ హనుమకొండ:**

హన్మకొండ హంటర్ రోడ్ లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి వారి యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతు పండిత్ దీన్ దయాళ్ జీవితం మనకు స్ఫూర్తి అని, వారి యొక్క నిస్వార్థ సేవాగుణం ఎంతో ఆదర్శనీయం అని, దేశానికి, పేదలకు సేవ చేయడానికి దీన్ దయాళ్ ఉపాధ్యాయ వారి జీవితాన్ని అంకితం చేశారని, సమాజంలోని ఆఖరి వ్యక్తికి సైతం సేవ చేయాలన్న పండిత్ దీన్ దయాళ్ 'అంత్యోదయ' భావనకు బిజెపి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా నాయకులు కొలను సంతోష్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్ రావు, కందగట్ల సత్యనారయణ, సంద్ర మధు, చల్లా జైపాల్ రెడ్డి, సాగర్, అరణ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే ఏకైక లక్ష్యం

-జర్నలిస్ట్ యూనియన్ నేతల ఏకగ్రీవ తీర్మానం
-హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షునిగా కనకం సైదులు ఎన్నిక
-హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు
-జర్నలిస్టుల్లో నూతన ఉత్సాహం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ఖమ్మం హౌసింగ్ సొసైటీ లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నది.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్న ఏకైక లక్ష్యంతో మూడు జర్నలిస్టుల యూనియన్ల పెద్దలు ఏకతాటిపై వచ్చి ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టి హౌసింగ్ కమిటీ ప్రక్షాళన తధానంతరం నూతన కార్యవర్గ ఎంపికకు శ్రీకారం చుట్టాలని సూచించారు.హౌసింగ్ కమిటీ అత్యవసర సమావేశంలో నూతన అధ్యక్షులుగా కనకం సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలోని మంచి కంటి భవనంలో బుధవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా అధ్యక్షులు మనం వెంకటేశ్వర్లు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు నేతృత్వంలో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. హౌసింగ్ కమిటీ పాలకవర్గ సభ్యులు, పలు జర్నలిస్టు యూనియన్ల నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వచ్చారు.ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఏకవాక్య తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ఖమ్మం హౌసింగ్ కమిటీ ప్రక్షాళన చేసి తధానంతరం నూతన కమిటీని ఎన్నుకోవాలన్నా తీర్మానాన్ని ప్రవేశపెట్టడంతో ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు లు దానిని బలపరుస్తూ తీర్మానాన్ని ఆమోదించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 320 మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు దక్కాలన్నదే తమ ఏకైక లక్ష్యమని ఇందులో ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు.జర్నలిస్టుల చిరకాల స్వప్నం ఇళ్ల స్థలాల ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా హౌసింగ్ కమిటీ ఆ దిశగా అడుగులు వెయ్యాలని సూచించారు. పదవులు ముఖ్యం కాదని,ఇళ్ల స్థలాలు సాధించడమే ప్రధమ కర్తవ్యమని అందుకు ప్రతి జర్నలిస్టు తమ వంతు సహాయ సహకారాలు అందించి సంయమానంతో ఉండాలని కోరారు. హౌసింగ్ కమిటీ అధ్యక్షునిగా కనకం సైదులు హౌసింగ్ కమిటీ పాలకవర్గ సమావేశం అత్యవసరంగా బుధవారం సమావేశమయ్యారు.హౌసింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డైరెక్టర్లు పాల్గొని ఏకగ్రీవంగా హౌసింగ్ కమిటీ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు.టెన్ టీవీ ఖమ్మం ఉమ్మడి జిల్లా ప్రతినిధి కనకం సైదులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కనకం సైదులు అధ్యక్షతన తధానంతరం జరిగే సమావేశంలో ప్రధాన కార్యదర్శి,కోశాధికారి తోపాటు నూతనంగా కమిటీ కి మరి కొంతమంది సభ్యులను ఎన్నుకోనున్నారు.మొత్తం మీద జర్నలిస్ట్ యూనియన్ పెద్దలు,హౌసింగ్ కమిటీ ఇరువురు కూడా ఏకతాటిపై వచ్చి ఇళ్లస్థలాల ప్రక్రియకు శ్రీకారం చుట్టడం జర్నలిస్ట్ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని తెప్పించాయి. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నూతన కమిటీ ఎన్నిక అనంతరం మంత్రులను కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపన్నున్నారు.ఈ కార్యక్రమంలో మూడు యూనియన్ల ప్రధాన కార్యదర్శులు చిర్రా రవి, ఏనుగు వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ కమిటీ నూతన అధ్యక్షులు



కనకం సైదులు, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కోశాధికారి సాంబశివరావు, డైరెక్టర్లు ఖదీర్ ,వాసు, మైస పాపారావు, అప్పారావు, మాటేటి వేణు, సివిఆర్ శ్రీను, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, పలువురు జర్నలిస్టు నేతలు ప్రశాంత్ రెడ్డి, సాగర్, చక్రవర్తి, మహేందర్, శ్రీధర్, మోహినిద్దీన్, నాగరాజు, కొరకొప్పుల రాంబాబు ,ముత్యాల కోటేశ్వరరావు, బిక్కీ గోపి, మహిళా ప్రతినిధి ఈశ్వరి, చెరుకుపల్లి శ్రీనివాస్, కె.వి, పురుషోత్తం, మేడి రమేష్, జానీ పాషా, అమరవరపు కోటేశ్వరరావు, కిరణ్, సత్యనారాయణ, వెంకటకృష్ణ, రాము, వెంకట్, పులి శ్రీను, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, బి.అప్పారావు,మురళి, నల్లమోతు శ్రీను, ఉత్కంఠం శ్రీను,గుండ్ల రాంబాబు, మోహన్,సునీల్,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మలకు వినతి పత్రం

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధిక పని ఒత్తిడితో సతమతవుతున్నారని ఏఈఓ ల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి ఏ ఈ ఓ ల సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపవలసిందిగా కోరుతూ ఈరోజు ఖమ్మంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావుకి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అనేక కార్యక్రమాలను ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి విజయవంతంగా నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఎదుర్కొంటూ ఎటువంటి సదుపాయాలు లేక తీవ్రమైన అసంతృప్తితో ఉన్నాము. గత 7 సంవత్సరాలుగా వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికినీ మాకు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించబడలేదు.ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరిగా 5 నుండి 6 రెవెన్యూ గ్రామాలకు మరియు 7000 ,8000 ఎకరాల సాగు భూమికి ఒక ఏఈ ఓ మాత్రమే ఉన్నారు, కొన్ని పోడు భూములు ఉన్న క్లస్టర్ లలో 10000-15000 ఎకరాల సాగు భూమికి ఒక ఏ ఈ ఓ మాత్రమే ఉన్నారు. రైతు బంధు, రైతు భీమా, సీఎం కిసాన్, పంట నష్టం సర్వేలు, పంట కోత ప్రయోగాలు,



వంటి 49 రకాల మాయొక్క రెగ్యులర్ విధులే కాకుండా తెలంగాణ ప్రభుత్వం వివిధ ఇతర శాఖలలో చేపడుతున్న కార్య క్రమాలను పర్యవేక్షించడంలో సమయానుసారంగా ప్రత్యేక అధికారులుగా కూడా మాయొక్క సేవలను అందిస్తూ తలకు మించిన భారాన్ని మేము మోస్తున్నాము. ఇంత పని ఒత్తిడిని తట్టుకోలేక చాలా మంది ఏ ఈ ఓ లు మానసికంగా ఇబ్బందులకు గురై అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు.కావున ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారులు మా సమస్యలను పరిశీలించి ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున గ్రామ వ్యవసాయ సహాయకులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల లను నియమించి క్షేత్రస్థాయిలో మేము మరింత సమర్థవంతంగా పనిచేసే వాతారణం కలిపించవలసిందిగా కోరుతున్నాము,వ్యవసాయ శాఖ చేపట్టబోతున్న డిజిటల్ పంట సర్వేలో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ పంట సర్వే చెయ్యడం ఏ ఈ ఓ లకు రిస్కుతో కూడుకుని ఉన్నది. ముఖ్యంగా మన శాఖలో మహిళా అధికారులు ఏ ఈ ఓ లుగా చక్కటి విస్తరణ సేవలను అందిస్తున్నప్పటికినీ ఒంటరిగా ఫీల్డ్ టూ ఫీల్డ్ తిరుగుతూ డిజిటల్ క్రాప్ సర్వే చేయడం సవాలుతో కూడుకున్న విషయం, కావున క్షేత్ర స్థాయిలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమించిన తరువాత మాత్రమే డిజిటల్ పంట సర్వే చేపట్టవలసిందిగా కోరుతున్నాము . మన పొరుగు రాష్ట్రము ఐన ఆంధ్ర ప్రదేశ్ లో వ్యవసాయ శాఖలో ప్రతీ 1,000 ఎకరాలకు ఒక వి ఏ ఏ లను నియమించారు అనే విషయాన్ని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాము.గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సేవకులను నియమించడంతో పాటుగా క్షేత్ర స్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారుల ఇతర సమస్యలపై ఏఈఓ సంఘాలతో చర్చలు జరిపి మా సమస్యలను పరిష్కరించవలసిందిగా విన్నవించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఫోరం సభ్యులు నాగుల్ మీరా,శ్రీకాంత్, కుమార్ రాజా, మహేష్, దివ్య, ఇందు భవాని, రాము, వెంకటేశ్వర్లు, ఆదర్శ్, రఘు, మౌనిక, ఆయేషా,ఏఈఓలు అందరూ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయం.

-జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

తరంగాలు/భద్రాద్రి ప్రతినిధి/ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాల్వంచ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ ఓ భాస్కర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పరిశుభ్రతపై ప్రజలకు మరింత అవగాహన





కల్పించాలని కార్మికులకు సూచించారు. కార్మికులంతా వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకొని అవసరమైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. నిత్యం పారిశుధ్య చర్యల్లో నిమగ్నమయ్యే కార్మికులు ఆరోగ్య సమస్యల విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ప్రజా సేవలో పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందని వారికి పలు సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రాధాన్యతను ఇవ్వనుందని చెప్పారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజా రోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మి కులు అందిస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన పలువురు పారిశుధ్య కార్మికులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మున్సిపల్ కమిషనర్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పాత పట్టణంలోని (ఓల్డ్ సిటీ)విఘ్నేశ్వరుని నిమజ్జన శోభయాత్ర

-విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు





తరంగాలు, ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణంలోని (ఓల్డ్ సిటీ) విఘ్నేశ్వరుని నిమజ్జన శోభయాత్రను వర్షంలో సైతం లెక్క చేయకుండా విచ్చేసి విజయవంతం చేసిన గణ నాధుని చందాదారులకు, ప్రజా ప్రతినిధులకు, అఖిల పక్ష నాయకులకు, యువజన సంఘాల సభ్యులకు,మండల ప్రజలకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదములు, మీ ప్రేమను రాగాలు మా పై ఎల్లప్పుడూ ఉండాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పాత పట్టణంలోని (ఓల్డ్ సిటీ) వినాయక ఉత్సవ కమిటీ తెలిపారు.

## డంపింగ్ యార్డు తొలగించాలని ఆరవ రోజు దీక్ష



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం: ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని రాపర్తి నగర్ బిసి కాలనీ సమీపంలో గల డంపింగ్ యార్డును తొలగించాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. డంపింగ్ యార్డుతో ఐదారు కాలనీలలో ఉన్న వేలాది మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్గంధానికి శ్వాసకోశ వ్యాధులు సోకి అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో స్థానికులు డంపింగ్ యార్డుకు వచ్చే ట్రాక్టర్లను అడ్డు కోవడంతో పాటు ఇక్కడి నుంచి డంపింగ్ యార్డును తొలగించాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అరవ రోజు నిరాహార దీక్ష లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోటు కళావతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోడా వీరన్న, రామ్మూర్తి, కృష్ణమూర్తి, మిలటరి రాందాస్, దోమల రవి, విజయ, టివి రమణ, టిడిపి నుంచి గోపి భాస్కర్, పగడాల నాగేశ్వరరావు, బాబు, బానోత్ చందర్, అనుముల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలకు సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మౌలానా మాట్లాడుతూ ప్రజలను తీవ్ర అనారోగ్య పాలు చేస్తున్న డంపింగ్ యార్డును వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కార్పోరేషన్ అధికారులు ఇదే రీతిలో వ్యవహరిస్తే ఆందోళనను ఉధృతం చేస్తామని,నగరాన్ని స్తంభింపజేస్తామని మౌలానా తెలిపారు.

## వరంగల్ జిల్లా డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి..

-మందార పూల మొక్క నాటించిన.వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య..



తరంగాలు/ నర్సంపేట ఆర్సీ నెక్కొండ మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన డిఆర్డిఓ కౌన్సిల్యాదేవి. జెడ్పి సీఈవో రామ్ రెడ్డి. ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా హై స్కూల్ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్, జీవవైవిధ్య, మహానంది జాతీయ అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మందార పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ కౌసల్య దేవి జెడ్పి సీఈవో రామిరెడ్డి వారు మాట్లాడుతూ సోషల్ మ్యాఫ్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో రంగురంగులతో మ్యాపు వేసినారు. దీనిలో ముఖ్యంగా బ్లాక్ స్పాట్ ను గుర్తించిన అంశాల మ్యాపులో పొందుపరిచారు. బ్లాకు స్పాట్ అనగా గ్రామంలో ఒక మూలకు చెత్తాచెదారం వేయడం ప్రస్తుతం ఆ చెత్త చెదారం ఉన్న బ్లాక్ స్పాట్ తీసివేసి నీటుగా చేయడం మరలా చెత్త వేయకుండా చేయడం ఇది ముఖ్య ఉద్దేశం అన్నారు. అట్లాగే సోషల్ మ్యాప్ ని తిలకంచి స్కూల్ పిల్లలు మహిళా సంఘాల సభ్యులతో మానవహారం చేశారు.కాలుష్యం నివారించడానికి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సామాజిక సేవగా కొన్ని సంవత్సరాల నుండి స్వయంకృషితో మొక్కలు నాటి వాటిని సంరక్షణ చేసి చెట్లను పెంచడం మహా అద్భుతం. ఇతని సేవ దేశానికే ఆదర్శనీయమని నల్లగొండ సమ్మయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అనురాధ. ఎంపీడీవో గద్దం దయాకర్. ఏపీఓ జాకోబ్. హై స్కూల్ హెడ్మాస్టర్ రంగారావు. ఏబీఎన్ శ్రీనివాసు. క్లస్టర్ టిఏ సుధాకర్.జిల్లా కోఆర్డినేటర్ స్వచ్ఛభారతి శ్రీనివాసరావు. క్లస్టర్ టి ఏ సురేష్. టి ఏ బుచ్చయ్య. రజిత. యాకాంతం. నెక్కొండ పంచాయతి కార్యదర్శి సదానందం. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ ఎస్సైలు

### -సిపి కి రిపోర్టింగ్ చేసిన ట్రైనీ ఎస్సైలు



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో 9 నెలల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది సబ్ ఇన్స్పెక్టర్ అభ్యర్థులను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ వివిధ జిల్లాలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించిన ఐదుగురు సబ్- ఇన్స్పెక్టర్లు (సివిల్) ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కి రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. మీ తల్లిదండ్రుల అకాంక్షలను నెరవేర్చేలా....అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు.

## ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాష్ట్ర వ్యాప్తంగా మహబూబాబాద్ రూరల్ పోలీసులు స్టేషన్ కు తొమ్మిదవ స్థానం

### -తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమిదిగా అవార్డు అందుకున్న మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ దీపిక



**మహబూబాబాద్ -తరంగాలు** ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ తొమ్మిదవ స్థానం పొందడం జరిగింది. బుధవారం డీజీపీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి చేతులమీదుగా రూరల్ ఎస్.ఐ దీపిక అవార్డు అందుకోవడం జరిగింది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ అభినందనలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ని మర్యాదపూర్వకంగా కలిసిన శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సైలు



**మహబూబాబాద్ - తరంగాలు** తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో 9 నెలల పాటు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న 547 మంది ఎస్ఐ అభ్యర్థులను తెలంగాణరాష్ట్ర పోలీస్ శాఖ వివిధ జిల్లాలకు కేటాయించారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన ఎస్ఐ లు బుధవారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ని మర్యాదపూర్వకంగా కలిసారు.లిఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. భాధ్యతలు సక్రమంగా నిర్వహించి పోలీస్ అంటే ప్రజల్లో గౌరవం పెంచేలా విధులు నిర్వర్తించాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## చల్లా వెంకట్ రెడ్డి. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

### -పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :-** ఈ రోజు నెక్కొండ మండల కేంద్రములో చల్లా వెంకట్ రెడ్డి. మరణించగా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,నర్సంపేట కోర్టు ఎ జీ పి అడ్వకేట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్. కుసుమ.చెన్నకేశవులు,ఈదునూరి సాయి కృష్ణ, గంధం రాజు, డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి , చినూరి కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ అధికారిగా దామాల పుల్లయ్య బాధ్యతలు స్వీకరణ

### -విద్యారంగంలో మండలాన్ని ప్రథమ స్థానంలో నిలుపుతా
### -నూతన ఏంఈఓ దామాల పుల్లయ్య



**తరంగాలు/బోనకల్ /** మండల విద్యాశాఖ అధికారిగా దామాల పుల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని మండలాలకు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈవోలుగా అవకాశాలు కల్పిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.అందులో భాగంగా సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా రావినూతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న దామాల పుల్లయ్య నూతన మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రధానోపాధ్యాయులుగా, తదుపరి మండల విద్యాశాఖ అధికారిగా రావడం అనేది ఆనందంగా ఉందని అన్నారు. సకాలంలో ప్రతి పని పూర్తి చేయడం నా లక్ష్యంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రతి పాఠశాలను సందర్శించి విద్యా ప్రమాణాలను నాణ్యతలను పరిశీలించి ప్రభుత్వ కార్యక్రమాలు పాఠశాలలో 100% అమలు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. పిల్లలకు సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన గొప్ప వరంలా భావించి, వచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకుంటానని తెలిపారు.రాబోయే రోజుల్లో విద్యా పరంగా మండలాన్ని ప్రథమ స్థానంలో వచ్చేలా చూస్తానని తెలిపారు.విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పుల్లయ్య స్వస్థలం మండల పరిధిలోని కలకోట గ్రామం కావడం, మండలంలో పలువురితో స్నేహ సంబంధాలు కలిగి ఉండటం తో అభినందనలు వెల్లువెత్తాయి.పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.పలువురు మండలంలోని పలువురు శాలువాలు కప్పి, బోకే అందించి నూతన ఎంఈఓను ఘనంగా సత్కరించారు.

# అభివృద్ధి పనులకు సహకరించాలి

### -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### -భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వం చే మెరుగైన నష్టపరిహారం.. జిల్లా కలెక్టర్
### -నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సంధి సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలం కోదుమూరు, బస్వాపురం, కొనిజర్ల మండలం మునగాల, గోపతి, వైరా మండలం సిరిపురం, సోమవరం, పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామాల్లో సేకరణ చేసే భూ యజమానులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు.భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైవే తో మిగులు భూములకు డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

### -హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** ప్రముఖ ప్రజాకవి,పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణరావు పేరిట నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాళోజీ కళా క్షేత్రంలో నిర్మాణం పూర్తయిన వాటర్ ఫౌంటెన్, లాన్,ఫోటో,ఆర్ట్ గ్యాలరీ,ఆడిటోరియం, ఆడిటోరియానికి సంబంధించిన ప్రొజెక్టర్ స్క్రీన్,సౌండ్ సిస్టం,విద్యుద్దీపాలు, వేదిక,కళాకారుల మేకప్ రూమ్, ర్యాంప్ లైట్స్,తదితర పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఏర్పాట్లకి సంబంధించిన పనులపై పలు సూచనలు చేశారు. ప్రారంభోత్సవ రోజున కార్యక్రమాల ఏర్పాట్లను గురించిన వివరాలను కూడా పిఓ అజిత్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్, లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం రోజున కార్యక్రమాల ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కుడా ఈఈ భీమ్ రావు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలి

### -ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్



**మహబూబాబాద్ -తరంగాలు** ఈ నెల 28.09.2024 తేదీన జిల్లా కోర్ట్ లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి..





### -ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
చెత్తను తరలించే క్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. హనుమకొండలోని బాలసముద్రంలో ఉన్న మున్సిపాలిటీ వాహన మరమత్తుల (వెహికిల్ షెడ్), ట్రాన్స్‌ఫర్ షెడ్ లను మేయర్ గుండు సుధారాణి తో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలను క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యే పరిశీలించారు. మరమ్మత్తుల కోసం ఆగి ఉన్న వాహనాలను ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్న చిన్న వాహనాల ద్వారా సేకరించిన చెత్తను షెడ్ నుంచి భారీ వాహనాలకు తరలించే క్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలకి ఇబ్బంది కలుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. మరమ్మత్తుల కోసం ఉండే వాహనాలకు వీలైనంత త్వరగా మరమ్మతులు జరిపి విధులకు పంపించాలని కార్మికులకు తెలిపారు. సరైన రోడ్డు లేకపోవడంతో భారీ వాహనాలు ఆలస్యంగా వెళ్లడం పట్ల ట్రాన్స్‌ఫర్ స్టేషన్ లో సీసీ రోడ్డు నిర్మాణం ప్రతి పాదనలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డంపు యార్డ్ వెళ్లే మార్గంలో బాలసముద్రం పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని ప్రత్యామ్నాయ మార్గం కూడా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గత కొద్దీ రోజులుగా మరమ్మత్తుల్లో ఉన్న పోతన నగర్ ట్రాన్స్ఫార్మర్ స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. విధులకు హాజరుకాని డ్రైవర్, కార్మికుల పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## తాత్కాలిక మరమ్మత్తు పనులు
# పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**తెలంగాణ ప్రతినిధి/వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం ఇల్లంద అకేరు వాకు చెక్ డ్యాం వద్ద ప్రారంభించిన తాత్కాలిక మరమ్మత్తు పనులను బుధవారం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. గత ఏడాది వరద కోతకు గురైన చెక్ డ్యాం వాగు పరిసర ప్రాంతంలోని రైతులకు సమస్యగా మారింది. దీంతో దిగువకు నీరు వృధాగా పోతుందని, రైతులు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దృష్టికి తీసుకువెళ్లారు. రైతుల విజ్ఞప్తి మేరకు స్పందించిన ఎమ్మెల్యే చెక్ డ్యాం తాత్కాలికంగా మరమ్మత్తు పనులు తక్షణమే ప్రారంభించారు. గత రెండు రోజులుగా చేస్తున్న తాత్కాలిక మరమ్మతు పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. తాత్కాలిక మరమ్మత్తులు పనులు పూర్తి చేయించి, నీరు నిల్వ ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు. త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామని రైతులకు ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా, వర్ధన్నపేట మండల, పట్టణ, గ్రామ, స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# సంస్థలు,ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధన సాధ్యం...





### -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**
సంస్థలు, ప్రజలు భాగస్వాములు కావడం ద్వారానే స్వచ్ఛత సాధన వీలవుతుందని,చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద సూచించారు. బుధవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ప్రారంభించారు. ఈ సందర్భం గా నిర్వహించిన ర్యాలీలో భాగంగా సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో దిగారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి తెలిపారు. ఈనెల 17వ, తేదీ నుండి అక్టోబర్ 2వ, తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్, గ్రామాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యత ఒక్క పారిశుద్ధ్య కార్మికులదే కాదని, అందరూ ఈ దిశగా కృషి చేయాలని కోరారు. దీన్ని ఒక ఉద్యమంగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్




సంధ్యారాణి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈఓ రామిరెడ్డి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు బతుకమ్మ చీరలు ఇక లేనట్టే..

### -పండగ కానుకగా ఇంటింటికి మహిళకు 500 రూపాయలు..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
తెలంగాణ రాష్ట్రంలోని బతుకమ్మ పండగ సందర్భంగా మన సీఎం ప్రభుత్వం తరపున అందజేసే బతుకమ్మ చీరల పంపిణీ విషయంలో సర్కార్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. చీరలో నాణ్యత లేదని చాలామంది మహిళలు ఆ మంచి కోరిన రేవంత్ రెడ్డి సర్కార్ ఈసారి బతుకమ్మ పండుగకు మా ఇంటి ఆడపడుచు కట్నం 500 రూపాయలు కొత్త కానుక ఇచ్చేందుకు మన రేవంత్ రెడ్డి ప్లాన్ చేస్తున్న సమాచారం. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండుగ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రేవంత్ రెడ్డి. అన్నారు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలకు బదులుగా ఈసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు 500 రూపాయల నగదు ఇచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. 1. ఫ్రీ బస్సు 2. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్.3 గృహలక్ష్మి. 2500 మహిళల ఖాతాలో జమ చేయడం వాటిపై కూడా కేంద్ర స్థాయిలో పరిశీలన చేస్తుంది. అయితే మరో 10 రోజుల్లో బతుకమ్మ పండుగ మొదలుకానుది.

# నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు భూమి పూజ

### -ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,కే ఆర్ నాగరాజు...



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**




వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డు,న్యూ శాయంపేటలో నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ....ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుంది. మాల పరిచయ వేదిక భవన అభివృద్ధికీ ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులని కేటాయిస్తామని తెలిపారు. అందరు ఒకే చోట కలుసుకునే ఇలాంటి కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారం ఉంటాయని పేర్కొన్నారు. భవన పరిసర ప్రాంతాల్లో ఉన్న భయనక పరిస్థితిలపై అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు

### -అనుమతుల పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందించిన ఇనగాల వెంకట్రామిరెడ్డి..



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి 1.53 కోట్లు విడుదల చేసిన కూడా( కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ)ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పరిపాలన అనుమతుల పత్రాన్ని సెక్రటేరియట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందించిన కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి..ఎల్కతుర్తి జంక్షన్ వయా వరంగల్,సిద్దిపేట రహదారి కరీంనగర్ ని అనుసంధానం చేయడంలో ప్రధానమైనదని, రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దృష్టికి తీసుకురావడం జరిగింది. అదే విధంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఎల్కాతుర్తి జంక్షన్ ని నాలుగులైన్ రహదారిగా మార్చడంకోసం పనులు ప్రారంభించారు. మంత్రి పేర్కొన్న ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్,బ్యూటిఫికేషన్ కోసం, హన్మకొండ జిల్లా కలెక్టర్,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారిని సెప్టెంబర్ 12 న సందర్శించి,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని పూర్తి నివేదిక సమర్పించమని ఆదేశించడం జరిగింది. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు సమర్పించిన రూ 1.53 కోట్లు ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి కోసం విడుదల చేయడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**ప్రతినిధి/వర్ధన్నపేట: తరంగాలు**



కాంగ్రెస్ సీనియర్ నాయకులు దమ్మన్నపేట గ్రామానికి చెందిన అబ్బిడి లక్ష్మారెడ్డి ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆయన దశదినకర్మ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కాంగ్రెస్ నియోజకవర్గ యూత్ నాయకులు కె.ఆర్ దిలీప్ హాజరైనారు.ఈ సందర్భంగా అబ్బిడి లక్ష్మారెడ్డి కుమారుడు వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి తో పాటు తన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఎండీ చోటే, కౌన్సిలర్ సుధీర్, మంచాల రామకృష్ణ, మండల నాయకులు పులి శ్రీనివాస్, ఎర్ర శ్రీకాంత్, కుళ్ల యాకాంతం,గడ్డం సమ్మయ్య, గుంటి కుమార స్వామీ,నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్మెన్ల పాత్ర కీలకం

**–వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద...**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**



గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో వాటర్మెన్ పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.బుధవారం పర్వతగిరి మండలంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమాన్నీ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటిని సకాలంలో, సక్రమంగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అందించడంలో వాటర్మెన్ పాత్ర కీలకమన్నారు. అలాంటి వాటర్మెన్కు అన్ని విషయాలపై అవగాహన ఉండడం ఎంతో అవసరమన్నారు. నాలుగురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతుల్లో వారికి యంత్రాలు, మోటార్లు, వాటిని ఎలా ఉపయోగించాలి.ఏదైనా సమస్య వస్తే ఎలా పరిష్కరించాలనే వాటిపై శిక్షణ ఇస్తారని తెలిపారు. వీటిని వాటర్మెన్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో లేకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంపులు, మోటర్లు పాడైతే వెంటనే మరమతులు చేయాలన్నారు. నీటిని శుభ్రంగా అందించాలని, క్లోరినేషన్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ, డిపిఓ రామిరెడ్డి, జిల్లా ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారి సురేష్,ఎంపిడిఓ శంకర్, తహసీల్దార్ వెంకటస్వామి, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు,గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులను ప్రేమగా ఆదరించాలి...

**–వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా..**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**



వయోవృద్ధులను ప్రేమగా ఆదరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. అక్టోబర్ 1 న నిర్వహించే ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భం గా బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో వయోవృద్ధుల దినోత్సవ గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కుటుంబసభ్యులపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవాలను వారం రోజుల పాటు జిల్లాలో నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఆదివారం వయోవృద్ధులకు ఆటల పోటీలు ఉంటాయన్నారు. 26న సాంస్కృతిక కార్యక్రమాలు, 27న జిల్లా అధికారులకు సీనియర్ సిటీజన్ యాక్ట్ 2007పైన అవగాహన, 28న జిల్లాలోని సర్పంచ్‌లకు వయో వృద్ధుల చట్టంపై అవగాహన, 29న 'అవ్వతాతమ్మల రోజు', ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు, 30న అంగన్ వాడి కేంద్రాలలో మరియు పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి, డీసీపీ రవీందర్ , డి ఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ , సీడీపీఓ విద్య , వయో వృద్ధుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు కఠినమైన చర్యలు చేపట్టాలి

**–వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ :**



జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు కఠినమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిసిపి రవీందర్ లతో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సరిహద్దులోని ఫారెస్ట్ భూముల్లో ఎక్కడైనా గంజాయి సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసు, ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాలలో ఉన్న డిగ్రీ కళాశాలలు, ఇంటర్మీడియట్ కాలేజీల విద్యార్థుల ప్రవర్తన తీరు అనుమానాస్పదంగా ఉన్నట్లు గానీ, అనుమానాస్పద ఏరియాలలో వ్యక్తులు సంచరిస్తునట్లు గమనించనట్లు అయితే టోల్ ఫ్రీ నంబర్ 8712661111 కు డయల్ చేసి కంప్లైంట్ చేయాలని అన్నారు. విద్యాసంస్థలలో ఉపాధ్యాయులు డ్రగ్ కి అలవాటు పడితే కలిగే నష్టాలను వివరించాలని, విద్యార్థులు సన్మార్గంలో నడిపించేలా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు. కిరాణా షాపుల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయించే అనుమానస్పద ప్రాంతాలలో, రైల్వే స్టేషన్, బస్టాండ్ లలో పటిష్ట నిఘా ఉంచి తరచూ పెట్రోలింగ్ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మట్టేవాడ సిఐ గోపి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లా గా ములుగు జిల్లా ఉండాలి





**–మాదక ద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి**

**– సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారు**

**– మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్న ఘటనల్లో డ్రగ్స్ లేదా గంజాయి కారణం అవుతోందని తెలిపారు**

**– ములుగు జిల్లాలో పోలీసుల పని తీరు భేష్**

**– ములుగు జిల్లా పోలీసులను అభినందించిన మంత్రి వర్యులు సీతక్క**





**తరంగాలు ప్రతినిధి/ములుగు:**

డ్రగ్స్ రహిత జిల్లా గా ములుగు జిల్లా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ములుగు జిల్లా లోని జాకారంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శాభరిష్ ఐపిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ములుగు జిల్లా యువతకు జిల్లా స్థాయి వాలి బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిసైతే ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందని, యువత వ్యసనాలను వీడి లక్ష్యం వైపు అడుగులేసి ఉన్నత స్థాయికి చేరుకుని భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని మానవ జన్మ ఎంతో ఉత్తమమైనదని.. కానీ చెడు వ్యసనాల కారణంగా అనారోగ్యం పాలైన చాలామంది అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచానికి ఉగ్రవాదం తర్వాత అంతటి పెనుసవాలుగా డ్రగ్స్ వినియోగం మారిందన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు కూడా డ్రగ్స్ చేరడం ఆందోళన కలిగించే విషయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు మాదకద్రవ్యాల మాఫియా ప్రపంచాన్ని గడగడలాడించి, కోట్లు కొల్లగొడుతోందన్నారు. మాదకద్రవ్యాల మత్తులో లైంగిక దాడులు, హత్యలు చేస్తున్నారని, పెద్దపల్లిలో చిన్నారిపై లైంగికదాడి హత్య ఘటన మనసును కలవరపెట్టిందన్నారు మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్న ఘటనల్లో డ్రగ్స్ లేదా గంజాయి కారణం అవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్న విషయాన్ని సీతక్క గుర్తు చేశారు. అనంతరం వాలిబాల్ లో గెలిచిన విజేతలను మోడల్స్ తో సత్కరించి షీల్డ్ లు అందించడం జరిగింది.

# అక్టోబర్ 27 న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

**–10 వ తరగతి విద్యార్థులకు 150 కోట్ల స్కాలర్షిప్, 2 కోట్ల ప్రైజ్ మనీ**

**–వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,మోషన్ ఐఐటీ,నీట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ లో అక్టోబర్ 27న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ సంబందించిన బ్రోచర్ ను మోషన్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ బుదవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 27 న హన్మకొండ, నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ నందు ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ ఎగ్జామ్ మోషన్ ఐఐటీ నీట్ ఇన్స్టిట్యూట్ హెడ్ సెంటర్ కోటా రాజస్థాన్ వారు నిర్వహిస్తున్నారని ఈ ఎగ్జామ్స్ లో దేశ వ్యాప్తంగా ప్రతిభ కనపరచిన వారికోసం రూ.150 కోట్ల స్కాలర్షిప్, రూ. 2 కోట్ల ప్రైజ్ మనీ, 500 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందివ్వనున్నట్లు తెలిపారు.అలాగే మోషన్ వరంగల్ సెంటర్ నుండి ఐదుగురు విద్యార్థులకు పూర్తి ఉచిత విద్య, ఐదు విద్యార్థులకు 50% ఫీజు లో రాయితీ తో మొత్తం రూ. 18 లక్షలు స్కాలర్షిప్ తో పాటు మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ల్యాప్ టాప్ రెండవ ర్యాంక్ సాధించిన విద్యార్థికి ట్యాబ్లేట్ దాదాపు రూ. ఒక లక్ష రూపాయల విలువగల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.ఈ ఎగ్జామ్స్ మిగిత వివరాలకు కోసం హన్మకొండ,నయీమ్ నగర్ లోని మోషన్ ఐఐటీ,నీట్ ఇన్స్టిట్యూట్ లో గాని లేదా ఈ క్రింద సెల్ నెంబర్ లకు 9703000850/51/52 ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మోషన్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్,మోషన్ బ్రాంచ్ హెడ్ ముత్యల సురేష్,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి.మురళి,మార్కెటింగ్ మేనేజర్ శనిగరపు సుమన్,మార్కెటింగ్ టీం సభ్యులు తాళ్లపల్లి రమేష్ గౌడ్,పాక నాగరాజు,రచ్చ కుమార్,మండల రాజు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.